16-02-2025
ఆదివారం
మల్కాజిగిరి

jayabheriinews

JAYABHERIDAILY.COM
తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
సంపుటి : 02 | సంచిక : 152 | పేజీలు : 8 | వెల : 4
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
జయభేరి

## త్వరలో ఢిల్లీ సీఎం నిర్ణయం



**జయభేరి, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 15:**

దేశ రాజధాని ఢిల్లీలో 27 సంవత్సరాల సుదీర్ఘ నిరీక్షణ తరువాత భారతీయ జనతా పార్టీ (బిజేపీ) అధికారాన్ని కైవసం చేసుకుంది. అయితే అసెంబ్లీ ఎన్నికల తరువాత ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో కమలం పార్టీ నాయకులు తొందరపాటు పనికి రాదని భావిస్తున్నారు. ఇందుకు గత అనుభవాలతో పాటు ప్రస్తుత సామాజిక పరిస్థితులు కారణాలను వారు పరిగణిస్తున్నారు. ఈ క్రమంలో బీజేపీ కొన్ని సర్‌ప్రైజ్‌లను ప్రకటించనున్నట్లు సంకేతాలు వస్తున్నాయి. ఢిల్లీకి 1991లో పాక్షిక రాష్ట్ర హోదా లభించింది. 1993 సంవత్సరంలో ఢిల్లీలో తొలిసారి పూర్తి స్థాయి ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది.

...మిగతాది 2 లో

## భారత్‌కు ఎఫ్35 యుద్ధ విమానాలు

■ అమెరికా అధ్యక్షుడు ట్రంప్



**జయభేరి, వాషింగ్టన్ ఫిబ్రవరి 15ఛ**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత దేశానికి అత్యాధునిక యుద్ధ విమానాలను విక్రయించడానికి ముందుకు వచ్చారు. ప్రపంచం లోనే అగ్రశ్రేణి స్టెల్త్ ఫైటర్ జెట్లలో ఒకటైన లాక్‌హీడ్ మార్టిన్ ఎఫ్ 35 లైటెనింగ్ 2 వ రకం యుద్ధవిమానాలను భారత్‌కు అందించేందుకు సిద్ధమంటూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఈ సంవత్సరం నుంచి భారతదేశానికి మిలిటరీ ఉత్పత్తుల అమ్మకాలను అనేక బిలియన్

...మిగతాది 2 లో

## గాంధీ కంటే ముందే సంత్ సేవాలాల్ అహింస పాటించారు



**జయభేరి, అమరావతి ఫిబ్రవరి 15:**

సంత్ సేవాలాల్ ఎపిలో పుట్టిన ఇతర రాష్ట్రాల్లో ఎక్కువ సేవ చేశారని ఎపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. మహాత్మగాంధీ కంటే ముందే సంత్ సేవాలాల్ అహింస పాటించారని అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకల్లో చంద్రబాబు పాల్గొన్నారు. సంత్ సేవాలాల్ అహింస సిద్ధాంతం బోధించారని తెలియజేశారు. ఈనాడు మనం ఆచరిస్తున్న ఆర్థిక విధానాలు ఆయన అప్పుడే బోధించారని,

...మిగతాది 2 లో



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి .. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో టెన్ జన్‌పథ్ నివాసంలో సమావేశమయ్యారు. రాహుల్ తో భేటీ కోసం చాలా రోజులుగా చూస్తున్న రేవంత్ రెడ్డికి.. సమయం కేటాయించడంతో ఢిల్లీ వెళ్లి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కులగణనపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను.. కులగణన ఫలితాలను వివరించినట్లుగా తెలుస్తోంది.

# రాహుల్ తో రేవంత్ భేటీ

■ రెండు బహిరంగసభలకు రాహుల్

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 15:**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి .. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీతో టెన్ జన్‌పథ్ నివాసంలో సమావేశమయ్యారు. డెడికేటెడ్ కమిషన్, ఎస్సీ వర్గీకరణ అంశాపైనా వివరించారు. ఈ రెండు అంశాల ఆధారంగా తెలంగాణలో రెండు బహిరంగసభలు ఏర్పాటు చేయాలనుకుంటున్నామని.. వాటికి హాజరు కావాలని రేవంత్ కోరినట్లుగా తెలుస్తోంది. రాహుల్ అందుబాటును బట్టి సభల తేదీలను ఖరారు చేస్తామని తెలిపారు. కులగణన సభను గద్వాలలో.. ఎస్సీ వర్గీకరణ సభకు సూర్యాపేటలో నిర్వహించాలని అనుకుంటున్నారు. ప్రభుత్వం ఏర్పాటు తర్వాత పలు సందర్భాలలో బహిరంగసభలు ఏర్పాటు చేసి.. రాహుల్ లేదా ప్రియాంకలను అహ్వానించాలనుకున్నపప్పటికీ సాధ్యం కాలేదు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవానికి సోనియా గాంధీని ఆహ్వానించాలనుకున్నారు. అయితే అనారోగ్య కారణాలతో సోనియా హాజరు కాలేదు. ఇప్పుడు రాహుల్ గాంధీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కులగణను ప్రభుత్వం పూర్తి చేసినందున ఈ సందర్భంగా ఏర్పాటు చేసే సభకు రాహుల్ ఖచ్చితంగా వస్తారని నమ్ముతున్నారు. రాహుల్ కూడా తాను వస్తానని అభయం ఇచ్చినట్లుగా చెబుతున్నారు. మరో వైపు రాహుల్ గాంధీ ఇటీవలి కాలంలో రేవంత్ రెడ్డితో ప్రత్యేకంగా సమావేశం కాలేదు.

...మిగతాది 2 లో



## జయలలిత ఆస్తులు సర్కారర్పణం

■ 468 రకాల బంగారం, వజ్రాలు
■ 700 కిలోల బరువున్న వెండి ఆభరణాలు,
■ 740 ఖరీదైన చెప్పులు, 10344 పట్టు చీరలు

**జయభేరి, చెన్న, ఫిబ్రవరి 15:**

ఏఐడీఎంకేలో కీలకంగా ఉన్న దివంగత జయలలిత 1991లో తొలిసారి తమిళనాడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. 1996లో అధికారంలోకి వచ్చిన డీఎంకే హయాంలో ఆమె ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టారని

...మిగతాది 2 లో

## మోదీ కులం రాహుల్ మతంపై చర్చకు సిద్ధమా..?



2 లో

■ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఈ అంశమే రెఫరెండమా..
■ బీసీల్లో ముస్లింలను కలిపితే కేంద్రం ఆమోదించే ప్రసక్తే లేదు
■ మతపరమైన రిజర్వేషన్లకు మేం వ్యతిరేకం
■ బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించి పంపితే కేంద్రాన్ని ఒప్పిస్తా
■ రాజాసింగ్ హిందూ ధర్మం కోసం పోరాడే నాయకుడు
■ ధర్మ పోరాటంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారు.
■ రాజాసింగ్ కు అభ్యంతరాలుంటే అంతర్గతంగా మాట్లాడాలి... మీడియాకు ఎక్కడం సరికాదు.
■ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హాట్ కామెంట్స్
■ రూ.12.75 లక్షల వరకు ఐటీ మినహాయింపుపట్ల టీఎన్జీవో నాయకుల హర్షం
■ బండి సంజయ్ ను సన్మానించిన టీఎన్జీవో నేతలు

మొదటిపేజీ తరువాయి

## రాహుల్ తో రేవంత్ భేటీ

చాలా సార్లు రేవంత్ రెడ్డి ..ఢిల్లీకి వెళ్లినప్పటికీ రాహుల్ గాంధీని కలవలేదు. అదానీతో రేవంత్ రెడ్డి మరీ సన్నిహితంగా ఉంటున్నారన్న కారణంగా రాహుల్ అసంతృప్తికి గురయ్యారన్న ప్రచారం ఏఐసీసీ వర్గాల్లో ఉంది. అయితే రేవంత్ రెడ్డి మాత్రం అలాంటిదేమీ లేదని తానే రాహుల్ గాంధీ అపాయింట్ మెంట్ అడగలేదని చెబుతూ వస్తున్నారు. ఇప్పుడు ఇద్దరి భేటీతో ...రెండు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని తేలిపోయిందన్న సంకేతాలు రాజకీయ వర్గాలకు పంపినట్లు అవుతుంది. రాహుల్ గాంధీ ఇటీవల వరంగల్ పర్యటనకు రావాలనుకున్నారు. అయితే ఆయన పర్యటన ఎంత వేగంగా ఖరారు అయిందో అంతే వేగంగా రద్దు అయింది. రేవంత్ రెడ్డి పలు పార్టీ పరమైన అంశాలను కూడా రాహుల్ గాంధీతో చర్చించినట్లుగా తెలుస్తోంది. పార్టీ కార్యవర్గం ఏర్పాటు, మంత్రివర్గ విస్తరణ అంశాలపై చర్చించారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ గా దీపాదాస్ మున్షీని తప్పించి.. మీనాక్షి నటరాజన్ ను నియమించిన రోజునే.. రాహుల్ గాంధీకి రేవంత్ రెడ్డి అపాయింట్ మెంట్ ఇవ్వడం కీలకంగా మారింది.అలాగే..ప్రస్తుతం ఖాళీ కానున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ కోటా అభ్యర్థుల ఎంపికై కూడా రాహుల్ గాంధీతో సీఎం చర్చిస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే.. త్వరలో సూర్యాపేట, గద్వాల్ జిల్లాలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభలు నిర్వహించనున్నారు. రాష్ట్రంలో కుల గణన సర్వే పూర్తి అయిన సందర్భంగా సూర్యాపేటలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. ఈ సభకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఆహ్వానించనున్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాహుల్ గాంధీ వీలును బట్టి సభ ఏ తేదీన నిర్వహించాలో త్వరలోనే నిర్ణయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.కాంగ్రెస్ సీనియర్ నేత, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో కూడా సీఎం రేవంత్ రెడ్డి భేటీ అవ్వనున్నట్లు తెలుస్తోంది. ఎస్సీ కుల వర్గకరణ అమలు పై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం నేపథ్యంలో రాబోయే రెండు నెలల్లో జోగులాంబ గద్వాల జిల్లా లేదా మెదక్ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. ఈ సభకు కాంగ్రెస్ సీనియర్ నేత మల్లికార్జున ఖర్గే ను ఆహ్వానించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో స్థానిక ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. ఈ రెండు బహిరంగ సభల ద్వారా పంచాయతీ ఎన్నికలలో సత్తా చాటాలనే నేపథ్యంలో తమ నిర్ణయాలను ప్రజల్లోకి బలంగా తీసుకుని వెళ్లే యోచనలో తెలంగాణ ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది.

## జయలలిత ఆస్తులు సర్కారర్పణం

ఆరోపిస్తూ కేసు నమోదైంది. జయలలిత దత్తపుత్రుడిగా చెప్పబడే సుధాకరన్ వివాహం 1995లో ఒక వేడుకగా అంగరంగవైభవంగా జరిగింది. ఆతర్వాత డీఎంకే అధికారంలోకి రాగానే అవినీతి అక్రమాల కేసు నమోదైంది. జయలలితతోపాటు ఆమె సన్నిహితురాలు శశికళ, సుధాకరన్, ఇళవరసి నలుగురిపై కూడా నమోదైంది. కేసు విచారణ తమిళనాడులో ఉంటే ప్రభావితం ఉంటుందన్న పిటిషన్ తో కర్ణాటక కోర్టుకు బదిలీ కాగా అక్కడే విచారణ జరిగింది. ఈ కేసును బెంగళూరులోని ప్రత్యేక కోర్టు దర్యాప్తు చేస్తుండగా, 2014లో వారందరికీ నాలుగు సంవత్సరాల జైలు శిక్ష విధించింది. కర్ణాటక హైకోర్టు అప్పీలు చేయడంతో శిక్షను రద్దు చేసింది. కానీ ఈ ఉత్తర్వును కర్ణాటక ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ చేశారు.జయలలిత సహా నలుగురికి బెంగళూరు ప్రత్యేక కోర్టు విధించిన శిక్షను సుప్రీంకోర్టు సమర్థించింది. కానీ సుప్రీంకోర్టు తీర్పు రాకముందే, జయలలిత అనారోగ్యంతో డిసెంబర్ 5, 2016న మరణించారు. దీని తరువాత, ముగ్గురూ - శశికళ, ఇళవరసి. సుధాకరన్ బెంగళూరులోని పరప్పన అగ్రహార జైలులో నాలుగు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించారు. వారి మొత్తం శిక్ష పూర్తయిన తర్వాత వారిని విడుదల చేశారు.జయలలితపై ఉన్న ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో, ఆమె ఆస్తులన్నీ 2004లో కర్ణాటక ప్రభుత్వ ఖజానాకు బదిలీ అయ్యాయి. మొదట తమిళనాడులో ఉన్న కేసును కర్ణాటకకు బదిలీ చేసి, అక్కడ స్వాధీనం చేసుకున్న వస్తువులను కూడా అక్కడికే తీసుకెళ్లారు. ప్రస్తుతం బెంగళూరులోని ప్రభుత్వ ఖజానాలో జయలలిత ఆస్తుల్లో పది వేల చీరలు, 750 జతల చెప్పులు, ఖరీదైన గడియారాలు, బంగారు, వజ్రాల ఆభరణాలు ఉన్నాయి.

తాజాగా సీబీఐ కోర్టు జయలలిత నుంచి స్వాధీనం చేసుకున్న 27 కిలోల నగలు, 1562 ఎకరాల భూమిని ఫిబ్రవరి 14 15 తేదీలలో తమిళనాడు అవినీతి నిరోధక శాఖకు అప్పగించాలని ఆదేశించింది. నగలు సహా పత్రాలను తీసుకెళ్లడానికి ఆదేశాలు వచ్చాయి.. దీంతో తమిళనాడు నుంచి ఏసీబీ అధికారులు పెట్టెలతో బెంగళూరుకు రావాలని ఆభరణాలను భద్రంగా తీసికువెళ్లేందుకు తగినంత భద్రత ఉండాలని.. ఆభరణాలను అంచనా వేయడానికి అప్రైజర్లు తప్పనిసరిగా హాజరు కావాలని అధికారులు సూచించారు.. ప్రతిదీ సరిచూసుకున్న తర్వాతే వాటిని ఏసీబీ అప్పగించాలని కోర్టు ఆదేశించింది. దీనికి సంబంధించిన భద్రతా పనులను కర్ణాటక పోలీసులు బాధ్యత తీసుకోవాలని ఆదేశించింది. శుక్రవారం బెంగళూరు లో తమిళనాడు నుంచి వచ్చిన అధికారులకు.. జయలలితకు చెందిన ఆభరణాలు, వస్తువులు.. ఆస్తుల పత్రాలను అప్పగించారు.జయలలిత ఆభరణాలను తిరిగి ఇచ్చే ప్రక్రియలో తమిళనాడు హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, ఐజిపి విజిలెన్స్ హాజరయ్యారు. ఆభరణాలను తీసుకెళ్లడానికి 6 ట్రంక్‌లను తీసుకురాగా కోర్టు ఆదేశాలతో వీడియోగ్రాఫర్, ఫోటోగ్రాఫర్‌ను తీసుకువచ్చారు. అధికారులు ఈరోజు కోర్టులోని వస్తువులను స్టాక్ చేస్తున్నారు. కర్ణాటకకు రూ. 5 కోట్ల వ్యాజ్య రుసుము ఇంకా చెల్లించాల్సి ఉంది. పట్టుచీరల విలువ కట్టేందుకు SPP కిరణ్ టెక్స్‌టైల్స్ ప్రతినిధులు, న్యాయవాదులు హాజరయ్యారు.జయలలితకు చెందిన వస్తువుల్లో 468 రకాల బంగారం, వజ్రాలు పొదిగిన ఆభరణాలు ఉన్నాయి. 700 కిలోల బరువున్న వెండి ఆభరణాలు, 740 ఖరీదైన చెప్పులు, 10344 పట్టు చీరలు, 250 శాలువాలు, 12 రిఫ్రిజిరేటర్లు, 10 టీవీల సెట్లు, 8 VCRలు, 1 వీడియో కెమెరా, 4 CD ప్లేయర్లు, 2 ఆడియో డెక్‌లు, 24 టూఇన్‌వన్ టేప్ రికార్డర్, 1040 వీడియో క్యాసెట్లు, 3 ఇనుప లాకర్లు ఉన్నాయి.

## గాంధీ కంటే ముందే..

సంత్ సేవాలాల్ మార్గంలో ప్రయాణిస్తే అందరికి మేలు జరుగుతుందని సిఎం చెప్పారు. అందరి మనోభావాలను కాపాడుతూనే కూటమి సర్కారు పనిచేస్తుందని అన్నారు. పేదలు, ప్రత్యేకంగా గిరిజనులకు సేవ చేసిన ఘనత ఎన్టీఆర్ కు దక్కుతుందని వెల్లడించారు. గిరిజనుల్లోని వెనుకబాటును తగ్గించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని, గిరిజన చట్టాలను కూటమి ప్రభుత్వం కాపాడుతుందని పేర్కొన్నారు. వెల్తీ, హెల్తీ, హ్యాపీ అనే సిద్ధాంతాలతో కూటమి ప్రభుత్వం పని చేస్తోందని, తండాల నుంచి ఎంతో మందిని రాజకీయంగా ప్రోత్సహించామని చంద్రబాబు స్పష్టం చేశారు.

## భారత్‌కు ఎఫ్35 యుద్ధ విమానాలు

డాలర్లకు పెంచుతామని,భారత దేశానికి ఎఫ్ 35 స్టెల్త్ ఫైటర్లను అందించడానికి మార్గం సుగమం చేస్తున్నామని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రధాని నరేంద్రమోడీతో సంయుక్త పత్రికా సమావేశంలో పేర్కొన్నారు.అమెరికా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ ట్రంప్‌తో భేటీ అయిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా భారత్ అమెరికాల మధ్య వాణిజ్య, దౌత్య సంబందాలు, రక్షణ రంగంలో పరస్పర సహకారం వంటి అంశాలు వీరి చర్చల్లో చోటు చేసుకున్నాయి. ఆ తరువాత వీరిద్దరూ సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. భారత దేశ ఇంధన భద్రతను నిర్ధారించడానికి, చమురు, గ్యాస్ వాణిజ్యంపై దృష్టి పెడతామని ప్రధాని మోడీ అన్నారు.

## త్వరలో ఢిల్లీ సీఎం నిర్ణయం

అయితే.. ఆ అయిదేళ్ల కాలంలో రాజకీయ ఒత్తిళ్లు, పరిస్థితులు, ప్రజల అసంతృప్తి కారణంగా ముగ్గురు ముఖ్యమంత్రులు.. మదన్ లాల్ ఖురానా, షాహిబ్ సింగ్ వర్మ, సుష్మా స్వరాజ్ లను మార్చాల్సి వచ్చింది. ఆ తర్వాత బీజేపీ అధికారం కోల్పోయి.. మళ్లీ ఇన్నేళ్లు ఎన్నికల్లో విజయం కోసం ఎదురు చూడాల్సి వచ్చింది. ఇటీవల గెలిచిన రాష్ట్రాల్లో ముఖ్యమంత్రి అభ్యర్థుల ఎంపిక విషయంలో బీజేపీ తీసుకున్న నిర్ణయాలు రాజకీయ వర్గాల అంచనాలను కూడా మించిపోయాయి. మధ్యప్రదేశ్‌కు మోహన్ యాదవ్, రాజస్థాన్‌కు భజన్ లాల్ శర్మ, ఛత్తీస్‌గఢ్‌కు విష్ణుదేవ్ సాయ్‌లను ఎంపిక చేయడం ఇందుకు నిదర్శనం. ఇందులో, రాజస్థాన్ విషయంలో తొలిసారిగా ఎమ్మెల్యేగా నెగ్గిన భజన్ లాల్‌కు ముఖ్యమంత్రి పదవిని ఇవ్వడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ విషయంలో కూడా ఇలాంటి సర్‌ప్రైజ్ నిర్ణయం వెలువడే అవకాశం ఉంది.ఢిల్లీ కోసం ఇద్దరు డిప్యూటీ ముఖ్యమంత్రుల ఫార్ములాను బీజేపీ అనుసరిస్తోంది. బీజేపీ పాలిత రాష్ట్రాలైన ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ఇదే పద్ధతిని అవలంభిస్తోంది. అలాగే, ఢిల్లీని బీజేపీ మినీ ఇండియాగా భావిస్తోంది. బీజేపీ విజయంలో సిక్కులు, పూర్వాంచలీ, పంజాబీలు, ఉత్తరాఖండీ, వైశ్యాస్, జాట్ వంటి అన్ని వర్గాల ప్రజలు భాగస్వామ్యం వహించారని పార్టీ నాయకులు భావిస్తున్నారు. కాబట్టి, డిప్యూటీ ముఖ్యమంత్రుల ఎంపికలో కూడా సామాజిక సమీకరణను ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవాలని బీజేపీ భావిస్తోంది.

# వాణిజ్య యుద్ధం తప్పదా..?

**అమెరికా కొత్త అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ కెనడా, మెక్సికో, చైనాపై సుంకాలు విధించడంతో ఆయా దేశాలు దీటుగా స్పందిస్తున్నాయికెనడా, మెక్సికో నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై 25 శాతం, చైనాపై అదనంగా 10 శాతం సుంకం విధిస్తూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల నిర్ణయం తీసుకున్నారు. దీంతో కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో అమెరికా వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు.**



అమెరికా సుంకాలకు సిద్ధంగా ఉన్నామని ట్రూడో చెప్పారు.మరోవైపు మెక్సికో, చైనా కూడా అమెరికా ప్రభుత్వ నిర్ణయానికి దీటుగా అవసరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించాయి.వ్యవస్థ, ధరలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని ట్రూడో అభిప్రాయపడ్డారుకెనడాకు సంబంధించిన చాలా వస్తువులపై 25 శాతం సుంకం విధించనున్నట్లు అమెరికా ధృవీకరించింది. ఇంధనంపై 10 శాతం సుంకం కూడా విధిస్తున్నారు, ఫిబ్రవరి 4 నుంచి ఇవి అమలులోకి రానున్నాయి.కెనడా, మెక్సికో సరిహద్దుల నుంచి అమెరికాకు ఫెంటానిల్ డ్రగ్ వస్తోందని ట్రంప్ పదే పదే ఆరోపిస్తున్నారు.ఫెంటానిల్ కారణంగా అమెరికా ఈ నిర్ణయం తీసుకుందా? అని విలేఖరులు ప్రశ్నించగా ట్రూడో స్పందిస్తూ.. అమెరికాకెనడా సరిహద్దు 'ప్రపంచంలోని అత్యంత సురక్షితమైన, బలమైన వాటిలో ఒకటి' అన్నారు.కెనడా, మెక్సికో, చైనానుంచి అమెరికాకు దిగుమతయ్యే అన్ని రకాల వస్తువులపై సుంకాలు పెంచుతూ నిర్ణయం తీసుకోవడం ద్వారా కొత్త రకం వాణిజ్య యుద్ధానికి అగ్రరాజ్యాధిపతి డొనాల్డ్ ట్రంప్ తెరతీశారు.

ఇప్పటికి సుంకాల పెంపు ఈ మూడు దేశాలకే పరిమితమైనా, రాగల కాలంలో భారత్‌తోపాటు మరికొన్ని దేశాలకూ వర్తింపజేసే ప్రమాదం కనబడుతోంది. అధ్యక్ష పదవిలోకి వచ్చీరాగానే కొలంబియాపై సుంకాల మోత మోగించిన ట్రంప్, ఆ తర్వాత తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. ఇప్పుడు చిరకాలంగా తమతో వాణిజ్య భాగస్వాములుగా కొనసాగుతున్న మెక్సికో అండ్ కో పై ముందూవెనకా ఆలోచించకుండా సుంకాలు విధించడంతో అమెరికా వాణిజ్య విధానం విమర్శలకు గురవుతోంది. సుంకాల విధింపునకు ట్రంప్ చెబుతున్న కారణాలు వాణిజ్యానికి సంబంధం లేనివే కావడం గమనార్హం.కెనడా, మెక్సికో దేశాలు అక్రమ వలసలను అరికట్టటం లేదని, నిషేధిత ఫెంటానిల్ మాదకద్రవ్యం అమెరికాలోకి అక్రమంగా తరలిస్తున్న ముఠాలకు చైనా ముకుతాడు వేయడం లేదన్నవి ట్రంప్ చెబుతున్న కారణాలు. కెనడా, మెక్సికోలు అమెరికాకు దీర్ఘకాలిక మిత్రదేశాలు మాత్రమే కాదు, అమెరికాకు జరిగే ఎగుమతుల్లో చైనా తర్వాత ఈ రెండింటిదే సింహభాగం. ఈ దేశాలనుంచి తాము దిగుమతి చేసుకునే ఉత్పత్తులపై 25 శాతం చొప్పున సుంకాలు విధించిన ట్రంప్, చైనా ఉత్పత్తులపై 10 శాతం సుంకాలు వడ్డించారు. పైగా, సుంకాల విధింపునకు జాతీయ ఆర్థిక అత్యయిక స్థితిని విధించడం గమనార్హం. అమెరికాకు అక్రమంగా వలస వచ్చినవారి వల్ల స్వదేశీయుల ప్రయోజనాలు దెబ్బతింటున్న మాట వాస్తవం. అలాగే చైనానుంచి అక్రమ మార్గంలో వస్తున్న ఫెంటానిల్ కారణంగా అమెరికన్ యువత ప్రాణాలమీదకు తెచ్చుకుంటోందన్న ఆయన ఆక్రోశం కూడా అర్థం చేసుకోదగినదే. అయితే, చర్చల ద్వారా పరిష్కరించుకుంటే సమసిపోయే ఈ సమస్యలను భూతద్దంలోంచి చూడటమే ట్రంప్ చేస్తున్న పొరబాటు. తాను అధికారంలోకి వచ్చాక నిత్యావసర ధరలు, వాహనాలు, చమురు ధరలను భూమార్గం పట్టిస్తానంటూ నమ్మబలికిన ట్రంప్, ఇప్పుడు అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తూండటమే విచిత్రం.సుంకాల పెంపు వల్ల అక్రమ వలసలు ఏమాత్రం తగ్గుతాయో, ఫెంటానిల్ అక్రమ రవాణాకు ఏమేరకు ముకుతాడు పడుతుందో తెలియదుగానీ, ట్రంప్ మొదలుపెట్టిన వాణిజ్య యుద్ధం వికటిస్తే, ధరలు భారీగా పెరిగి, ద్రవ్యోల్బణానికి దారితీసే ప్రమాదం లేకపోలేదు. ట్రంప్ నిర్ణయం వల్ల ప్రస్తుతం 2.9 శాతంగా ఉన్న ద్రవ్యోల్బణం మరో 0.4 శాతం పెరిగే ప్రమాదం ఉందని ఆర్థికవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమెరికన్లను రక్షించేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతూనే, వారు కొంత ఇబ్బంది పడే అవకాశాలు లేకపోలేదని అగ్రరాజ్యాధినేత స్వయంగా అంగీకరించడం గమనార్హం.

> **తమ దేశం అన్ని రంగాల్లోనూ స్వయం సమృద్ధమనే ధీమాతో ఆయన ఉన్నట్లుగా కనబడుతోంది. కానీ, పేరుకు అగ్రరాజ్యమే అయినా చమురు సహా పలు ఉత్పత్తుల కోసం అగ్రరాజ్యం అనేక దేశాలపై ఆధారపడుతోందన్నది తోసిపుచ్చలేని నిజం. చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవడం ప్రజాస్వామిక దేశాలు అనుసరించే ప్రాథమిక సూత్రం.**


తమ దేశం అన్ని రంగాల్లోనూ స్వయం సమృద్ధమనే ధీమాతో ఆయన ఉన్నట్లుగా కనబడుతోంది. కానీ, పేరుకు అగ్రరాజ్యమే అయినా చమురు సహా పలు ఉత్పత్తుల కోసం అగ్రరాజ్యం అనేక దేశాలపై ఆధారపడుతోందన్నది తోసిపుచ్చలేని నిజం. చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవడం ప్రజాస్వామిక దేశాలు అనుసరించే ప్రాథమిక సూత్రం. అయితే డొనాల్డ్ ట్రంప్‌కు చర్చలపై అంతగా నమ్మకం ఉన్నట్లు కనబడదు. దూకుడుగా ప్రవర్తించడం.బెదిరింపుల ద్వారా, ఆంక్షలు విధించి కట్టడి చేయడంద్వారా ఎదుటివారిని దారికి తెచ్చుకోవాలన్నది ఆయన సిద్ధాంతం. తాను అధికారంలోకి రాకముందే యుద్ధానికి ముగింపు పలకాలంటూ ఇజ్రాయెల్, హమాస్‌లను హెచ్చరించడాన్ని ఇందుకు ఉదాహరణగా చెప్పుకోవచ్చు. సుంకాల పెంపుపై ప్రపంచ వాణిజ్య సంస్థకు ఫిర్యాదు చేస్తామని చైనా హెచ్చరించింది. అయితే ప్రపంచ ఆరోగ్య సంస్థనే ఖాతరు చేయని ట్రంప్, డబ్ల్యుటిఓ ఆదేశాలను శిరోధార్యంగా భావిస్తారని అనుకోలేం. ఈ సందర్భంగా మిన్నెసోటా గవర్నర్ అమీ క్లోబుచర్ అన్న మాటలు ప్రస్తావనార్హం. 'ట్రంప్ వచ్చాక గందరగోళం పెరిగింది. అవినీతి పెరిగింది. కోడిగుడ్ల ధరలు సైతం పెరిగాయి.ఇప్పుడు అమెరికా ఆర్థిక వ్యవస్థకు కావలసింది ఇది కాదు. ఉలిని వాడటానికి బదులు ఆయన పెద్ద సుత్తిని వాడుతున్నారు' అంటూ చేసిన వ్యాఖ్యల్లో వాస్తవం లేకపోలేదు. గోటితో పోయేదానికి ట్రంప్ గొడ్డలి వరకూ తీసుకువెళ్తున్నారు. అమెరికా ఉత్పత్తులపై భారత్ భారీ సుంకాలు విధిస్తోందంటూ ట్రంప్ ఇప్పటికే పలుమార్లు ఆగ్రహం వ్యక్తం చేసిన నేపథ్యంలో భారత్ కొన్ని ఉత్పత్తులపై సుంకాలు తగ్గించడం ద్వారా నష్టనివారణ చర్యలు చేపట్టింది. వచ్చే నెలలో అమెరికాలో పర్యటించనున్న ప్రధాని మోడీ.. ట్రంప్‌తో జరిపే ద్వైపాక్షిక చర్చలలో సుంకాల పెంపు సమస్యతోపాటు అగ్రరాజ్యంతో బంధాన్ని మరింత బలోపేతం చేసుకునే దిశగా ముందడుగు వేయాలి.

# మోదీ కులం రాహుల్ మతంపై చర్చకు సిద్ధమా..?

జయభేరి, హైదరాబాద్ :

కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధానమంత్రి మోదీది ఏ కులం? రాహుల్ గాంధీది ఏ మతం అనే అంశాలపై చర్చకు తాము సిద్ధమని, ఇదే అంశాన్ని రెఫరెండంగా భావిస్తూ ఎమ్మెల్సీ ఎన్నికల్లోకి వెళదామా? అంటూ కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసిరారు. కుల గణన తప్పుల తడక, బీసీ జాబితాలో ముస్లింలను కలపడంపట్ల కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్రమైన వ్యతిరేకత నెలకొందని, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ప్రధాని కులంపై సీఎం రేవంత్ రెడ్డి అవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. ముస్లింలను బీసీ జాబితాలో కలిపి రిజర్వేషన్ల జాబితాను కేంద్రానికి పంపితే ఆమోదించే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. మత పరమైన రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకం. ముస్లింలను బీసీ జాబితాలో చేర్చి పంపితే ఆమోదించే ప్రసక్తే లేదు. ఈ విషయం తెలిసి కూడా కాంగ్రెస్ డ్రామాలాడుతోంది. ప్రజలకు, బీసీ సంఘాలకు ఈ విషయం తెలుసు, అని వ్యాఖ్యానించారు. హైదరాబాద్ లోని టూరిజం ప్లాజాలో ఎనిమీ ప్రాపర్టీస్ శత్రు ఆస్తులు,పై కేంద్ర, రాష్ట్ర ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా మీడియా అడిగిన ప్రశ్నలకు బదులిస్తూ పై విధంగా స్పందించారు. ఏమన్నారంటే:

తెలంగాణలోని ఎనిమీ ప్రాపర్టీస్ పై సమీక్ష నిర్వహించాం. రంగారెడ్డి, హైదరాబాద్, కొత్తగూడెం, వికారాబాద్ జిల్లాల్లోని ఎనిమీ ప్రాపర్టీస్ శత్రు ఆస్తులు, ఉన్నాయి. చాలా ఆస్తులు ఆక్రమణలు జరిగాయి. వాటిని ఏ విధంగా స్వాధీనం చేసుకోవాలి. నిబంధనలకు అనుగుణంగా పొజిషన్ లో ఉన్న సామాన్య ప్రజలు, రైతులకు ఇచ్చేందుకు ఉన్న అవకాశాలేమిటి? అనే అంశాలపై పూర్తిస్థాయిలో సర్వే, రికార్డ్స్ పరిశీలన చేసి నివేదిక ఇవ్వాలని అధికారులను కోరాము. గతంలో పాకిస్తాన్ తో యుద్ధం సందర్భంగా ఇండియా నుండి పాకిస్తాన్ వెళ్లిన ప్రజలు, ఇక్కడ తమ ఆస్తులను వదిలేసి వెళ్లారు. అట్లాగే పాకిస్తాన్ నుండి ఇండియాకు వచ్చిన వాళ్లు అక్కడ తమ ఆస్తులను వదిలేశారు. అయితే ఆ ఆస్తులు పాకిస్తాన్ ఒప్పందాన్ని ఉల్లంఘించి అమ్మేసుకుంది. ఈ నేపథ్యంలో దేశంలోని ఎనిమీ ప్రాపర్టీస్ ను కూడా అమ్మేసి ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చాలని నిర్ణయించాం. తెలంగాణలో దాదాపు రూ.10 వేల కోట్ల విలువైన ఎనిమీ ప్రాపర్టీస్ ఉన్నాయని



అంచనా వేస్తున్నాం. మార్చి నెలాఖరులోపు ఆయా ఆస్తులకు సంబంధించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించాం. మనిషి పుట్టిన వెంటనే కులం పేరు పెడతామా? రేవంత్ రెడ్డికి అట్లనే చేశారా? ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉంటూ ప్రధానిపై మాట్లాడేటప్పుడు అవాకులు, చవాకులు మాట్లాడతారా? రేవంత్ విజ్ఞతకే వదిలేస్తున్నా. మోదీ ముమ్మాటికీ బీసీనే. 1994లోనే గుజరాత్ లోని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వమే మోదీ కులాన్ని బీసీ జాబితాలో చేర్చింది. ఈ దేశంలోని వెనుకబడిన వర్గాలు, అగ్రవర్ణ పేదలు, దళిత జాతి మొత్తం మోదీ తొలిసారి ప్రధానమంత్రి కాగానే సంబురాలు చేసుకున్నారు. మోదీ సైతం తన తొలి కేబినెట్ లో 27 మంది బీసీలను మంత్రులుగా చేశారు. అట్లాగే 12 మంది దళితులను, 8 మంది ఎస్టీలను మంత్రులుగా చేశారు. మరి రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో ఎంత మంది బీసీలున్నారు? ఇద్దరు మాత్రమే. మరి కుల గుణన సర్వేలో 46 శాతం మంది బీసీలున్నట్లు మీ ప్రభుత్వం లెక్క తేల్చింది. అంతకు ముందు కేసీఆర్ హయాంలో సర్వే చేస్తే 51 శాతం బీసీలున్నట్లు తేల్చారు. ఈ లెక్కన మీ ప్రభుత్వంలో ఎంత మంది మంత్రులుండాలి? మరి మీరు ఎంత మందికి అవకాశం కల్పించారు? అసలు మోదీ కులం గురించి చర్చించాల్సిన అవసరం ఏముంది, ఆ విషయానికొస్తే రాహుల్ గాంధీ కులం, మతం, జాతి గురించి చర్చ చేయాలి. ఎందుకంటే రాహుల్ గాంధీ తాత ఫిరోజ్ ఖాన్. ఆయన తల్లి సోనియాగాంధీ క్రిస్టియన్. ఇటలీ దేశస్తురాలు. మరి రాహుల్ ఏ కులమని ప్రోత్సహిస్తున్నారు. రాహుల్ కు ఒక కులం లేదు, మతం లేదు, జాతి లేదు. మరి అట్లా చర్చ చేయాలంటే టెన్ జన్ పథ్ నుండే రాహుల్ కులం, మతం గురించి చర్చ చేద్దామా? దీనికి రేవంత్ ఏం సమాధానం చెబుతారు. రేవంత్ తీరు కొరివితో తలగోక్కోవడమంటే ఇదే. రేవంత్ కు దమ్ముంటే, మోదీ బీసీయా కాదా, రాహుల్ గాంధీ కులం, మతంపై ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెఫరెండంగా భావిద్దామా?

నేనడుగుతున్నా 6 గ్యారంటీలపై ప్రజలు నిలదీస్తుంటే వాటిపై చర్చ చేయకుండా, సమాధానం చెప్పకుండా రేవంత్ రెడ్డి డైవర్షన్ పొలిటిక్స్ చేస్తున్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.4 వేల భ్రుతి ఇస్తామన్నరు. తొలి ఏడాదే 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామన్నరు. ఉద్యోగులను పీఆర్సీని అమలు చేస్తామన్నారు. కానీ ఏమీ చేయలేదు. నిరుద్యోగుల పక్షాన కొట్లాడి జైలుకు పోయింది బీజేపీ. వాళ్లకు అండగా ఉన్నది బీజేపీ. ఇచ్చిన మాట ప్రకారం రోజ్ గార్ మేళా కింద 9.25 లక్షల ఉదయోగాలను భర్తీ చేసింది బీజేపీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం. మరి మీరు చేసిందేమిటి? 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి 50 వేల మందికి ఉద్యోగాలిచ్చినట్లు చెప్పుకుంటున్నారు. సిగ్గుండాలే. బీసీ జాబితాలో ముస్లింలను కలిపితే కేంద్రం ఒప్పుకునే ప్రసక్తే లేదు. మతపరమైన రిజర్వేషన్లుకు మేం వ్యతిరేకం. ఈ విషయం తెలిసి కూడా కేంద్రంపై నెట్టి రాజకీయం చేయడానికి రేవంత్ రెడ్డి డ్రామాలాడుతున్నారు. కాంగ్రెస్ కు దమ్ముంటే బీసీ జాబితా నుండి ముస్లింలను తొలగించాలి. అట్లాగే పూర్తిస్థాయిలో కులగణన చేసి బీసీ జనాభా లెక్క తేల్చాలి. ఆ తరువాత కేంద్రానికి పంపితే ఒప్పించి ఆమోదింపజేసే బాధ్యత మేం తీసుకుంటాం. అంతే తప్ప బీసీ జాబితాలో ముస్లింలను కలిపి రిజర్వేషన్లు ఇవ్వాలని కేంద్రానికి పంపితే ఒప్పుకునే ప్రసక్తే లేదు. మత రిజర్వేషన్లను వ్యతిరేకించి తీరుతాం. అది తెలిసి కూడా కేంద్రానికి పంపిస్తాం... ఆమోదించాలని మాట్లాడటం విడ్డూరం. అసలు బీసీ జాబితాలో ముస్లింలను కలపడంవల్ల బీసీలకు దక్కాల్సిన విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో, నిధులు కేటాయింపులతో తీవ్రమైన అన్యాయం జరిగే ప్రమాదముంది. ఇప్పటికే ముస్లింలకు మైనారిటీ కోటాలో లాభం చేకూరుస్తున్నారు. ఈడబ్ల్యూఎస్ కొటాలోనూ లబ్ది పొందుతున్నారు. మళ్లీ బీసీ జాబితాలో కలపడం ఏంది? అట్లా చేస్తే బీసీ స్థానాల్లో ముస్లింలు పోటీ చేసి గెలుస్తారు. అప్పుడు బీసీలకు పూర్తిగా అన్యాయం జరుగుతుంది. ఇగ బీసీలకు చేసిన లాభమేంది? కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నారు. ఒకవర్గానికి మేలు చేసేందుకు బీసీలను రాచిరంపాను పెడుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటర్లంతా తమ ఓటును ఆయుధంగా మార్చుకుని కాంగ్రెస్ కు బుద్ధి చెప్పాలని కోరుతున్నా.

కాంగ్రెస్ కులగణన సక్రమమైతే రీ సర్వే ఎందుకు చేస్తున్నారు? తెలంగాణలో 3 కోట్ల 95 లక్షల ఆధార్ కార్డులున్నట్లు నివేదికలున్నయ్. ఆధార్ తీసుకోని వారి శాతం మరో 10 శాతం ఉన్నట్లు చెబుతున్నారు. ఈ లెక్కన తెలంగాణ జనాభా 4 కోట్ల 30 లక్షలు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కుల గణన సర్వే చేసి 3 కోట్ల 70 లక్షల జనాభా ఉన్నట్లు తేల్చడమేంది? మిగిలిన 60 లక్షల మంది ప్రజలేమైపోయారు? కాంగ్రెస్ చంపేసిందా? మీకు దమ్ముంటే ఇంటింటికీ వెళ్లి కుల గణన చేయాలి. ఇంటింటికీ వెళ్లి సర్వే చేసి కేంద్రానికి పంపాలి. అంతే తప్ప హిందూ జనాభా తగ్గించి ముస్లిం జనాభా పెంచి నివేదిక పంపుతామంటే ఊరుకునే ప్రసక్తే లేదు.

రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలపై మీడియా అడిగిన ప్రశ్నకు స్పందిస్తూ, ఒక కులానికే బీజేపీలో పదవులిచ్చారని అనడం కరెక్ట్ కాదు. గత ఎన్నికల్లో బీసీ వ్యక్తిని సీఎం చేస్తామని బీజేపీ ప్రకటించింది. అట్లాగే అంతకు ముందు బీసీనైన నాకు రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చారు. బీసీ అయిన లక్ష్మణ్ కు రాజ్యసభ సభ్యత్వం ఇవ్వడం తోపాటు పార్లమెంటరీ బోర్డు పదవి ఇచ్చింది. బీసీని సీఎం చేస్తానని ప్రకటించింది కాబట్టి ఓసీ అయిన కిషన్ రెడ్డికి రాష్ట్ర అధ్యక్ష పదవి ఇచ్చింది. అయినా పార్టీ నియమనిబంధనల ప్రకారం పదవులిస్తారు. ఏదైనా అభ్యంతరాలుంటే పార్టీలో అంతర్గతంగా చర్చించాలి. అంతే రోడ్డుకు ఎక్కడం సరికాదు. రాజాసింగ్ కు ఇబ్బందులుండొచ్చు. బాధ ఉండొచ్చు. ఆయన కమిట్ మెంట్ ఉన్న నాయకుడు. హిందుత్వవాది. చాలా మంచి వ్యక్తి. అనేక రకాలుగా ధర్మం కోసం పోరాడుతూ ఇబ్బంది పడ్డారు. ఆయన మావాడు ఆయనతో నిన్న మాట్లాడిన ఇకపైనా మాట్లాడతా ఎందుకంటే మా పార్టీ నాయకుడని అన్నారు.

# వృక్షార్చన కరపత్రాన్ని విడుదల చేసిన మాజీ ఎఫ్డీసీ

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 15 :**



గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలో తెలంగాణ సాధకుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం ఈనెల 17న పునస్కరించుకొని శుక్రవారం గజ్వేల్ లోని క్యాంపు కార్యాలయంలో దేశం రాష్ట్రం పచ్చబడాలనే ఉద్దేశంతో గ్రీన్ ఇండియా చాలెంజ్ జోగినపల్లి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో చేస్తున్న వృక్షార్చన కరపత్రాన్ని గజ్వేల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతి తెలంగాణ బిడ్డ తెలంగాణ ప్రగతి కోసం మానవ మనుగడ కోసం పచ్చని చెట్లు అవసరమని అన్నారు.అందుకోసం గతంలోని కెసిఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి పల్లెను ప్రతి పట్టణాన్ని హరితహారం అనే కార్యక్రమం ద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని ఆకుపచ్చ రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్ ది అన్నారు.అంతేకాకుండా పల్లె ప్రకృతి వనాలతో అర్బన్ పార్కులతో గ్రామాల పట్టణాల ప్రజలకు మంచి ఆహ్లాదకరమైన వాతావరణ అందిస్తూ మంచి ఆక్సిజన్ పీల్చుకోవడంలో కేసీఆర్ పాత్ర చాలా ఉందన్నారు. రాష్ట్రంలో ఉండే 33 లక్షల ఎకరాలలో అడవులను అభివృద్ధి చేసి అడవులను కంచెలను వేసి, రెండు కోట్ల 86 లక్షల మొక్కలను నాటి వాటి సంరక్షణ చేసి, దట్టమైన అడవులుగా తయారుచేసి అడవులను ఆకుపచ్చ అడవులుగా మార్చిన ఘనత కేసిఆర్ ది అన్నారు , భావితరాల ప్రజలకు ఆరోగ్యకరమైన ఆరోగ్యాన్ని ఆకుపచ్చ చెట్ల వచ్చే గాలి ద్వారా మాత్రమే సాధ్యమన్నారు.గ్రీన్ ఇండియా చాలెంజ్ జోగినపల్లి సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వృక్షార్జన కార్యక్రమం చాలా అభినందనీయమని తెలిపారు. రెండు కోట్ల 86 లక్షలు మొక్కలకు ప్రాణాన్ని పోసిన మహా నాయకుడు కేసీఆర్ అన్నారు.దేశంలోని ఏ ముఖ్యమంత్రి కూడా ఇలాంటి ఆలోచనలు చేయలేదన్నారు ఇంత పెద్ద ఎత్తున మొక్కలు నాటలేదన్నారు. భారతదేశంలో తెలంగాణ రాష్ట్రం గ్లీనరీలో అగ్రస్థానంలో ఉందన్నారు దానికి కారణం కేసీఆర్ అన్నారు.మానువాలి మనగడ బతకాలంటే, గాలి అవసరం కాబట్టి హరితహారం అనే కార్యక్రమాన్ని తీసుకువచ్చి కాలుష్యాన్ని నివారణ చేశారన్నారు, అంతేకాకుండా కెసిఆర్ ప్రతి గ్రామంలో, పట్టణంలో నర్సరీని ఏర్పాటు చేశారన్నారు.తెలంగాణ రాష్ట్రం పచ్చగా మారడానికి కేసీఆర్ అహర్నిశలుగా కృషి చేశారన్నారు ఫారెస్ట్ లో డెవలప్ చేశారు అన్నారు ఆకుపచ్చ తెలంగాణను తయారు చేశారన్నారు.ఫిబ్రవరి 17 రోజున కేసీఆర్ జన్మదిన సందర్భంగా ప్రతి వ్యక్తి ప్రతి పౌరుడు ప్రతి తెలంగాణ వాది ఒక్కరు మూడు చెట్లు నాటాలని కోరారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్ర సాధకుడు కెసిఆర్ కి అష్టైశ్వర్యాలు ఆయురారోగ్యాలు సుఖ సంతోషాలు భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్న ఇప్పటికీ హరితహార కార్యక్రమాన్ని పట్టించుకోలేదన్నారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వంలో నాటిన చెట్లకు నీళ్లు కూడా పోయలేని స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నారు కాంగ్రెస్ పాలనలో పట్టణాలలో గ్రామాలలో చెట్లు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మానవ మానగడ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కళ్లు తెరిచి చెట్లకు నీళ్లు పోసి చెట్లను నాటాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎన్.సి రాజమౌళి,గ్రీన్ ఇండియా చాలెంజ్ డిస్టిక్ కోఆర్డినేటర్ రాజు రావు,పట్టణ అధ్యక్షుడు నమాజ్ మీరా మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఉడెం కృష్ణారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఉపేందర్ రెడ్డి, గుంటుకు రాజు, మరికంటి కనకయ్య,అత్తిలి శ్రీనివాస్, మామిడి శ్రీధర్, కూరాకుల శ్రీను, శ్రీనివాస్ రెడ్డి, పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, అనిల్ మొగిలి, తదితరులున్నారు.



# జోనల్ కమిషనర్ నీ కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ పాటిల్ ని మర్యాద పూర్వకంగా కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా అభివృద్ధి కార్యక్రమాల నిమిత్తం నిధులు మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. ప్రధానంగా రోడ్డు, ఓపెన్ జిమ్, కమ్యూనిటీ హాల్ మొదలగు సంబంధించి నిధులు మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. అలాగే పలు కాలనీలలో భూగర్భ డ్రైనేజీలు నిర్మించడం వల్ల పాడైన రోడ్ల స్థానంలో కొత్త సిమెంట్ రోడ్లు నిర్మించాలని కోరడం జరిగింది. దీనికి సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, BRS పార్టీ రాష్ట్ర నాయకులు సాయి జెన్ శేఖర్, బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ తో సోషల్ మీడియా ఇంచార్జి కొడుకుకు అక్షరాభ్యాసం



**జయభేరి, మార్కుక్, ఫిబ్రవరి 15 :**

నాలుగు సంవత్సరాలు గా కేసీఆర్ తో తన కొడుకి అక్షరభ్యాసం చేయించుకోవాలని బిఆర్ఎస్ పార్టీ గజ్వేల్ నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జి ఎదురుచూస్తున్నాడని బిఆర్ఎస్ పార్టీ అదినేత కెసీఆర్ దృష్టికీ పామ్ హౌస్ లో ఉండే కల్వకుంట్ల వంశిధర్ రావు,మెదక్ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ అంజిరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు జుబైర్, తీసుకుపోగా విషయం తెలుసుకున్న కెసిఆర్ ఎర్రవల్లి లోని ఫాంహౌస్ కి పిలుపిచ్చుకొని ఆ అబ్బాయికి అక్షరాలు దిదిచ్చిన కెసీఆర్ మంచి చదువులు చదువుకొని వృద్ధిలోకి రావాలని రాష్ట్ర దేశ అభివృద్ధి కోసం పనీ చేయాలనీ అందరికీ ఆదర్శంగా ఉండలని రోహాన్ తేజ్ నీ తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కెసీఆర్ ఆశీర్వదించారు.అనంతరం గజ్వేల్ నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జి కొమ్ము నవీన్ కుమార్ మాట్లాడుతూ నా అభిమాన నాయకుడే నా గురువు నా దైవం అలాంటి నాయకుడితో అక్షరాభ్యాసం చేయించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని నాలుగు సంవత్సరాలు గా ఎదురుచూసిన నా కోరిక నెరవేరిందని కొమ్ము నవీన్ కుమార్ తెలిపారు.



# కొల్తూర్ నుండి యదగిరిగుట్టకు బస్సును నడపాలన్న నవీన్ చారి

- ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఆర్టీసీ అధికారులు స్పందించాలని వినతి

**జయభేరి, ఫిబ్రవరి 15:**

మేడ్చల్ నుండి యాదగిరిగుట్ట వెళ్లే బస్సును కొల్తూరు గ్రామం నుంచి వెళ్లే విధంగా ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రముఖ న్యాయవాది నవీన్ చారి విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం మేడ్చల్ నుండి యాదగిరిగుట్ట కు వెళ్ళే ఆర్టీసీ బస్సు అలియాబాద్, లక్ష్మాపూర్ మీదుగా వెళ్తుందని, అయితే కొల్తూర్ వాసులు యాదగిరిగుట్టకు వెళ్ళడానికి సరైన బస్సు సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్నారనీ వాపోయారు. ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సు రూట్ ను మేడ్చల్ నుండి వయా తుర్కపల్లి, కొల్తూర్ గ్రామాల మీదుగా నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

# మహిళల ఆర్థిక ఎదుగుదలకు

- ఉత్తర అమెరికా తెలుగు సంఘం మిషన్ల పంపిణీ




**జయభేరి, అమరావతి, ఫిబ్రవరి 15:**

మహిళల ఆర్థిక ఎదుగుదలకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం మిషన్ల పంపిణీ చేయడం అభినందనీయమని పెద్దకూరపాడు శాసనసభ్యులు భాష్యం ప్రవీణ్ అన్నారు. ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలో నెహ్రూ యువ కేంద్రం సౌజన్యంతో జన చైతన్య సమితి నైపుణ్య శిక్షణ కేంద్రంలో టైలరింగ్ లో శిక్షణ పొందిన మహిళలకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్)సంస్థ సహకారంతో జనచైతన్య సమితి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు, స్వయం ఉపాధి కోసం కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ మాట్లాడుతూ నాట్స్ సంస్థ శిక్షణ పొందిన మహిళలకు మిషన్లు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. పేద మహిళల అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.ఉత్తర అమెరికా తెలుగు సంఘం( యుఎస్ఏ)నేషనల్ కోఆర్డినేటర్ రామకృష్ణ బాలినేని మాట్లాడుతూ నాట్స్ సంస్థ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలను నిర్వహిస్తుంటామని శిక్షణ పూర్తి చేసుకున్న పేద మహిళలకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. నెహ్రూ యువ కేంద్రం జిల్లా అధికారి దేవిరెడ్డి కిరణ్మయి మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధికి చేయూతనందించుటకు కుట్టు శిక్షన ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో జన చైతన్య సమితి కార్యదర్శి తుల్లూరి సాంబశివరావు,అన్నవరం స్టాలిన్ బాబు,ఎంపీపీ మేకల హనుమంతరావు,మండల టిడిపి అధ్యక్షులు మల్లాది విష్ణు,డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ భవిరిశెట్టి వెంకటేశ్వరరావు, బుచ్చియ్యపాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావు,మండల టిడిపి నాయకులు షేక్ జానీ, జన చైతన్య సమితి ప్రతినిధి షేక్ లియాకత్ ఆలీ తదితరులు పాల్గొన్నారు. శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లను,పదిమంది మహిళలకు కుట్టు మిషన్లను ఎమ్మెల్యే ప్రవీణ్, ఎన్ఆర్ఐ రామకృష్ణ,కిరణ్మయి చేతుల మీదగా పంపిణీ చేశారు.

# కష్టించే మనస్తత్వం.. మీనాక్షి నటరాజన్ సొంతం

- ఆమె నాయకత్వం కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు అదృష్టం
- యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షారెడ్డి

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 15 :**



కష్టించే మనస్తత్వం కలిగిన మీనాక్షి నటరాజన్ తెలంగాణ రాష్ట్రానికి ఇన్చార్జిగా రావడం పార్టీ శ్రేణుల అదృష్టమని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంక్షా రెడ్డి పేర్కొన్నారు. శనివారం గజ్వేల్ లో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ తో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. పార్టీ కార్యకర్త స్థాయి నుండి జాతీయ స్థాయికి ఎదిగిన మీనాక్షి నటరాజన్ కార్యకర్తల కష్టానికి ప్రాధాన్యత ఇస్తుందని, రాష్ట్రంలో రాహుల్ గాంధీ చేపట్టిన కార్యక్రమంలో భాగంగా ఆమెతో కలిసి తాను పాదయాత్ర చేసినట్లు గుర్తుచేశారు. ముఖ్యంగా రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి సాహసోపేత నిర్ణయాలతో పేద ప్రజల మన్ననలు పొందుతుండగా, అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాల్సిన బాధ్యత తనతో పాటు పార్టీ కార్యకర్తలపై ఉందని చెప్పారు. అయితే రాహుల్ గాంధీ ఆదేశాలతో సీఎం రేవంత్ రెడ్డి పంట రుణమాఫీతో పాటు రైతు భరోసా, రూ 5 లక్షల వ్యయంతో ఇంటి నిర్మాణం, పేదలకు 200ల యూనిట్ల లోపు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రాష్ట్రంలో చేపట్టిన కుల గణనతో ప్రతిపక్ష పార్టీలు వణికిపోతుండగా, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకు సీఎం రేవంత్ రెడ్డి కట్టుబడి ఉన్నట్లు ప్రకటించడం సాహసోపేత నిర్ణయమని, అంతేకాకుండా వర్గీకరణకు కట్టుబడి ఉన్నట్లు ప్రకటించడంతో పాటు ఏ వర్గానికి అన్యాయం జరగనివ్వమని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించడం సంతోషదాయకమని వివరించారు.ఈ కార్యక్రమంలో జంగం రమేష్ గౌడ్, అజ్గర్, దప్పు గణేష్, సమీర్, నరేష్, శ్రవణ్, ఆఫ్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి

- సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ సీపీఐ
- మంద పవన్, సిపిఐ జిల్లా కార్యదర్శి, సిద్దిపేట

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 15 :**



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కార్యకర్తలు ప్రతి గ్రామాల్లో పోటీ చేయడానికి సన్నద్ధం కావాలని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ పిలుపునిచ్చారు. శనివారం రోజున సిద్దిపేట జిల్లా జగదేవ్పూర్ మండలం తీగుల్ గ్రామం లోని ఆరుట్ల భవన్ లో జరిగిన తీగుల్ గ్రామ శాఖ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ 100 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, ఈ వంద సంవత్సరాల కాలంలో అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటూనే పోరాటాలు నిర్వహిస్తూ ఎన్నో విజయాలను, ఎన్నో ఫలితాలను దేశ ప్రజలకు అందించిందని, పేద ప్రజలకు విద్య,వైద్యం ఉచితంగా అందాలని కూడు, గూడు కోసం అనేక పోరాటాల నిర్వహించిందని ఆయన అన్నారు. దేశంలో ప్రస్తుతం పరిపాలిస్తున్న బీజేపీ ప్రభుత్వ హయాంలో దేశ ప్రజల భవిష్యత్తు అంధకారంలోకి నెట్టివేయపడుతుందని,ప్రజల ఆర్థిక స్థితిగతులు చిన్నభిన్నమవుతున్నాయని, పేదరికం పెరిగిపోతుందని, బిజెపి పాలనలో బడా కార్పొరేట్ శక్తులకు ఉన్న ప్రాధాన్యత,సామాన్య ప్రజలకు రైతులకు అందడం లేదని ఇలాంటి పరిస్థితులలో బిజెపి పరిపాలనపై పార్టీ శ్రేణులు, ప్రజలతో కలిసి పోరాటాల నిర్వహించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అన్ని గ్రామాలలో పోటీ చేయడానికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని, ప్రజలతో మమేకమై ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రజా సమస్యల పరిష్కారమే దిశగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు..సిపిఐ రాష్ట్ర నాయకులు బట్టు దయానంద రెడ్డి మాట్లాడుతూ.. ఈ దేశంలో ఏ పార్టీకి లేని చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఉన్నదని నాడు భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం మొదలుకొని నేటి ప్రత్యేక తెలంగాణ కోసం నిరంతరం సిపిఐ పోరాటం చేసిందని, నాటి నుంచి నేటి వరకు పాలకులు అవలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాల పైన పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని, సీపీఐ వంద సంవత్సరాల ఆవిర్భావ వేడుకలను గ్రామ గ్రామాన నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జగదేవ్ పూర్ మండల కార్యదర్శి నరసింహా రెడ్డి, నియోజకవర్గ కార్యదర్శి శివలింగ కృష్ణ, స్వర్గం రాజేశం,ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జేరిపోతుల జనార్ధన్,సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బేల్దే బిక్షపతి, నాయకులు పోషన్న, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

**జయభేరి, దేవరకొండ :**



దేవరకొండ గిరిజన మహిళాడిగ్రీ కళాశాలలో బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకలు శుక్రవారం ఉదయం ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో కళాశాల ప్రిన్సిపాల్ ఎం. హరిప్రియ, వైస్ ప్రిన్సిపాల్ ఎన్. శ్వేత కళాశాల విద్యార్థులు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# టమాటో రైతు క్షేత్ర ప్రదర్శన

- యూనిసిమ్ టమాటో రకం అధిక దిగుబడి వస్తుందని రైతులు సంతోషం వ్యక్తం




**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 15 :**

రాయపొల్ మండలం మంతూర్ గ్రామంలో రైతు నర్సింలు పంట పొలంలో యూనిసిమ్ కాంచన అగ్రికల్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ వారు నిర్వహించిన టమాటో రకం యూనిసిమ్ కాంచన రైతు క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది కాంచన టమాటో రకం మంచి దిగుబడి తో పాటు మంచి రంగు కలిగి మార్కెట్లో అధిక ధర వచ్చిందని రైతు సంతోషం వ్యక్తం చేశారు చుట్టుపక్కల గ్రామాల రైతులు దాదాపు 80 మంది రైతులు పాల్గొన్నారు.యూనిసిమ్ కంపెనీ టమాటో రకం వేసి అధిక దిగుబడి వస్తుందని కంపెనీ యొక్క శ్రీ సాయి డిస్ట్రిబ్యూటర్స్ లక్ష్మీ కాంతారావు తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా కంపెనీ అసిస్టెంట్ ఏరియా మేనేజర్ రవీందర్ మాట్లాడుతూ యూనిసిమ్ కాంచన టమాటో మాంచి రంగు అధిక దిగుబడికి ఈ టమాటో రకం అనుకూలంగా ఉంటుందిని తెలిపారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన తరుణ్ రైతు ప్రదర్శన ప్రోగ్రాం విజయవంతం చేసిన రైతులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

# జీనోమ్ వ్యాలీ నుండి రహదారి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్ గౌతమ్

- భూసేకరణపై ప్రజల అభిప్రాయాలను సేకరించిన కలెక్టర్



**జయభేరి, ఫిబ్రవరి 15:**

జీనోమ్ వ్యాలీ రహదారి నుండి తెలంగాణ రాష్ట్ర ఇండ్రస్ట్రియల్ ఇన్ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ పార్కుకు గాను రహదారి నిర్మాణ పనులు చేపట్టనున్నారు. ఇందులో భాగంగా ఈ రహదారికి అవసరమయ్యే భూసేకరణ నిమిత్తం మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ భూ పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ మ్యాప్ లను పరిశీలించారు. అనంతరం మురహరిపల్లి గ్రామ ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా ప్రజయ్ వాటర్ ప్లాంట్ ముందు రహదారి నిర్మాణ పనులను పరిశీలించారు. కలెక్టరు వెంట ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, ఆర్ ఐ రాఘవ, సర్వేయర్ యాదగిరి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత గ్రామపంచాయతీ కార్మికుడి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

- గ్రామపంచాయతీ సిబ్బందికి రక్షణ కల్పించాలి
- సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య
- ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా

**జయభేరి, కొండపాక, ఫిబ్రవరి 14 :**



కొండపాక మండల కేంద్రం గ్రామంలో దళితులైన గ్రామపంచాయతీ కార్మికుడు నరసింహుడు గ్రామ పంచాయతీ ముందర విధులు నిర్వర్తిస్తుంటే గ్రామాని కి చెందిన బిజెపి కార్యకర్తలు హరికిషన్, మధులు అస భ్యంగా దూషిస్తూ దాడి చేయడం జరిగిందని వారిని వెంటనే కఠినంగా శిక్షించాలని సిఐటియు సిద్దిపేట జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఎంపీడీవో కా ర్యాలయం ముందు ధర్నా నిర్వహించి ఎంపీడీవో, ఎంపీఓ అధికారులతో చర్చించడం జరిగింది. గ్రామపంచాయతీ సిబ్బందికి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. గజ్జె నరసింహులు పంచాయతీ కార్యదర్శి ఆదేశాల మేరకు గ్రామంలో ఫ్లెక్సీలు తొ లగిస్తుండగా గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్తలు దాడి చేయడం ఏమిటని ప్రశ్నించారు. గ్రామంలో ఉన్న చెత్తను మురికిని శుభ్రం చేస్తూ ప్రజలందరికీ ఆరోగ్యా న్ని కల్పిస్తున్నటువంటి దళితులైన గ్రామపంచాయతీ కార్మికులపై దాడి చేయడం ఏంటని కనీస విచక్షణ లేకుండా ప్రజలు ఉండగానే ఆసభ్యంగా దూషిస్తూ దాడి చేయడం జరిగిందని అన్నారు. నిందితులను వెంటనే అరెస్టు చేయాలని కఠినంగా శిక్షించాలని లేనిచో జిల్లా వ్యాప్త ఆందోళన చేపడతామని హెచ్చ రించారు. దాడికి గురైన గ్రామపంచాయతీ కార్మికు డు ని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దర్శనం రమేష్ పరామర్శించారు. దాడి చేసిన వారిని కఠినంగా శిక్షిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి చొప్పరి రవి, జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల నర్సయ్య, బర్మ కొమురయ్య, జాలిగామ ప్రభాకర్, పల్లె శ్రీనివాస్, ఆరుట్ల నర్సింలు, గొడుగు నారాయణ, సుధాకర్, కొమ్ము ఆంజనేయులు, గణేష్, కుమారు, నరసింహ చారి, లచ్చవ్వ, ఎల్లవ్వ, కనకవ్వ, నాగవ్వ, ఐలయ్య, గ్రామపంచాయతీ కార్మికులు పా ల్గొన్నారు.



## బుల్లెట్ నడిపితే ఇంతా దారుణమా..?

- ఆధునిక యుగమా? అటవిక యగమా ?
- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ సూటి ప్రశ్న

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 15 :**

దళితులు బుల్లెట్ బండి ఎక్కడాన్ని జీర్ణించుకొలేక చెతులు నరకడం చూస్తూ ఉంటె ఈ దేశం ఆధునిక యుగము వైపు అడుగలు వెస్తుందా? అటవికం వైపు మళ్ళుతుం దా? అనె అనుమానం వస్తుందని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.తమిళనాడు రాష్ట్రంలోని శివగంగ జిల్లా మానామధు రైకి చెందిన దళిత విద్యార్థి చేతులు నరికిన దుండగుల ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. శనివారం నాడు డిబిఎఫ్ అధ్వర్యంలో గజ్వేల్ లో అంబేద్కర్ సర్కిల్‌లో దళిత విద్యార్థి చేతులు నరకడాన్ని ఖండిస్తూ నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మాట్లాడుతూ తమిళనాడు లోని మానమధురై డిగ్రీ కాలేజీలో మూడో సంవత్సరం చదువుతున్న దళిత విద్యార్థి అయ్యసామి తన బుల్లెట్ ను నడపడాన్ని జీర్ణించుకోలేక తోటి అధిపత్య కులాలకు చెందిన విద్యార్థు లైన వినోద్, ఆది ఈశ్వరం, వల్ల రాస్ లు స్వామిపై దాష్టికానికి పాల్పడి చేతులు నరికి వేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆధునిక యుగం లో అటవిక చర్యల కు పాల్పడటం సిగ్గు చెటన్నారు.దేశంలో రాజ్యాంగం అమలు అవుతున్నప్పటికీ తోటి కులాల పట్ల విద్వేషాన్ని పెంచుకోవడం తగదన్నారు. దుండగులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ఈ సంఘట నపై దళిత బహుజన ఫ్రంట్ ఇప్పటికే జాతీయ ఎస్సీ కమిషన్ లో ఫిర్యాదు చేసిందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో సైతం దళితులపైన రోజు రోజుకు దాడులు పెరిగిపోతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం అరిక ట్టడంలో విఫలమైందన్నారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి,డిబిఎఫ్ గజ్వేల్ మండల అధ్యక్షుడు చంద్రం,దళిత నాయకులు అరికుల్,మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిబంధనలు పాటించాలి

- ఎస్ఐ పరుశురామ్



**జయభేరి, ఫిబ్రవరి 15:**

వాహన ప్రియులను ఆకట్టుకునేలా నూతన టెక్నాలజితో హోండా కంపెనీ వాహనా లను అందుబాటులోకి తీసుకువస్తుందని ఈ అవకాశాన్ని వినియోగ దారులు సద్వి నియోగం చేసుకోవాలని శామీర్ పేట్ ఎస్ఐ పరశురామ్ కోరారు. తూంకుంట మున్సిపాలిటీ పరిధిలోని హోండా షోరూం లో నూతన వాహనాల ప్రారంభోత్స వాల కార్యక్రమం జరిగింది. అక్టివా, అక్టివా 125, యూనికన్, డియో వాహనాలను తుంకుంటషోరూంలో ఉమ్మడి శామీర్ పేట్ మండల మాజీ ఎంపీపీ చంద్రశేకర్ యాదవ్, ఎస్ఐ పరశురామ్ లు ప్రారంభించారు. వాహనదారులు డ్రైవింగ్ లైసెన్, హెల్మెట్ ధరించాలని రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో తూంకుంట హోండా షోరూం జిఎం గాయత్రి, మేనేజర్ సంగీత, రమేష్, నేతలు అల్లం శ్రీనివాస్, కత్తి వెంకటేష్, జైపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాజ్ కుమార్ యాదవ్, నాయకులు రఘు, శైలెందర్, అనిల్, బాబు సిబ్బంది పాల్గొన్నారు.



## మహాత్మ జ్యోతిబాపూలే లో ఐల్యాబ్ ప్రారంభం




**జయభేరి, వర్గల్, ఫిబ్రవరి 15 :**

ఎంజేపీ మహిళ డిగ్రీ కళాశాల వర్గల్ లో ఐల్యాబ్ ప్రారంభోత్సవము తెలంగాణ ఎంజేపీ సంస్థల అధికారి సైదులు మరియు ప్యూర్ (People for Urban and Rural Education ) స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ & సీఈఓ శైల తల్లూరి చేతుల మీదుగా ఘనంగా జరిగింది. వీరితో పాటు కాగ్నిజెంట్ సీనియర్ మేనేజర్ శివ బవనరి, మరియు బాల ప్రసాద్, కళాశాల ప్రాచార్యులు డా,గడ్డం భాస్కర్ రావు పా ల్గొన్నారు. ప్యూర్ సంస్థ ఆధ్వర్యంలో క్లారినెట్ కంపెనీ కళాశాలకి 20 లాప్టాప్ లను అందించారు. శైల తల్లూరి విద్యార్థులను ఉద్దేశించి ప్రతి మహిళకి ఆర్థిక స్వాతం త్రం ఉండాలని మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని పేర్కొన్నారు.కళా శాలలో కంప్యూటర్ మరియు రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకులు వచ్చే నెలలో జాతీయ సదస్సు నిర్వహిస్తున్నారు. దీనికి సంబంధించిన కరపత్రాన్ని తెలంగాణ ఎంజేపీ సంస్థల అధికారి సైదులు, మరియు మెదక్ జిల్లా ఆర్సిఓ గౌతమ్ కుమార్,క ళాశాల ప్రాచార్యులు డాక్టర్ గడ్డం భాస్కర్ రావు చేతుల మీదుగా విడుదల చేశారు.




# కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

- గురుకుల పాఠశాలలో .. కొత్త డైట్ మెనూ ప్రకారం భోజన వసతి అందించాలి
- సిద్దిపేట జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 15 :**



గురుకుల పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాల విషయం లో ఎటువంటి రాజి పడకుండా కొత్త డైట్ మెనూ ప్రకారం భోజన వసతి అందించా లని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి తెలిపారు. శనివారం గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని పాతూరు లో గల మహాత్మ జ్యోతి భాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతు లు సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సందర్శించారు.



ఈ గురుకులం లో 484 మంది బాలికలు విద్యను అభ్యశిస్తున్నట్లు, గురుకులానికి కావ లసిన సౌకర్యాల గూర్చి అడగ్గా ఇడ్లి పాత్రలు, కొన్ని బాగోన్లు కావాలని, డార్మెటరీ లో విండోస్ డోర్స్ రిపేర్ ఉన్నాయని సిబ్బంది కలెక్టర్ కి తెలిపారు. అన్ని సౌకర్యాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

డార్మెటరీ గది, వంటగది, స్టోర్ రూమ్ లను పరి శీలించారు. వంట చేసే సిబ్బందితో మాట్లాడా రు. కొత్త డైట్ మెనూ అయితే తప్పనిసరిగా పా టించాలని సామాగ్రి దొరకలేదని సాకులు చెప్తే కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు. స్టోర్ రూమ్ లో కాలం చెల్లిన వస్తువులు వాడకూ డదనీ సూచించారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్ బై పి సి విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ప్రతి సబ్జెక్ట్ పైన గ్రిప్ ఉండాలని ఇష్టంతో చదవాలని తెలిపారు. తెలుగు, ఇంగ్లీష్ తరచూ మాట్లాడు తుంటే వస్తాయని, అతి త్వరలో బోర్డ్ ఎగ్జామ్స్ ఉన్నందున బాగా ప్రిపేర్, రివిషన్ చెయ్యాలని సమయం వృధా చెయ్యవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ తహసీల్దార్, ఎంపిడివో గురుకుల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కిరణ్ రాయల్ ను వదిలేది లేదు

**జయభేరి, తిరుపతి, ఫిబ్రవరి 15:**

జనసేన నేత కిరణ్ రాయల్ పై లక్ష్మీ సంచలన కామెంట్స్ చేశారు. ఇటీవల కిరణ్ రాయల్ పై లక్ష్మీ అనే మహిళ ఆరోపణ లు చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత కిరణ్ రాయల్ కూడా వాటిని ఖండించారు. అయితే లక్ష్మీని ఇటీవల జైపూర్ పోలీసులు అరెస్ట్ చేసి, కోర్టు బెయిల్ ఇచ్చిన అనంతరం విడుదల చేశారు. శనివారం తిరుపతికి వచ్చిన లక్ష్మీ మీడియా సమావేశం నిర్వహిం చి సంచలన విషయాలు వెల్లడించారు. ఈ ఆరోపణలు ప్రస్తుతం ఏపీలో దుమారం రేపుతున్నాయి. లక్ష్మీ మాట్లాడుతూ.. తనను దౌ ర్జన్యంగా జైపూర్ పోలీసులు అరెస్ట్ చేశారని, లోకల్ పోలీసులు లేకుండా అరెస్ట్ చేయడం దారుణమన్నారు. ఒక వెధవను వెధవా అని నిరూపించేందుకు ఇన్ని ఇబ్బందులు ఉంటాయని, తనకు ఇప్పుడే తెలిసిందన్నారు. తనను అరెస్ట్ చేసి జైపూర్ పోలీసులు కోర్టు ముందు హాజరుపరిస్తే, 41 ఏ నోటీసులు ఇచ్చారా అంటూ జడ్జి అడిగిన ప్రశ్నకు పోలీసుల వద్ద సమాధానం లేదన్నారు. తనను జైపూర్ పోలీసుల ద్వారా కిడ్నాప్ చేయాలని ప్రయత్నిం చారని ఆమె విమర్శించారు.వైసీపీ నాయకుల మద్దతు ఉందని కిరణ్ రాయల్ చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన సమయంలో తనకు ఉన్న ఏకైక ప్రాపర్టీని అమ్ముకొని బెయిల్ పొందానన్నారు. అబ్దుల్ ఘనీ తన గురించి చెబుతున్న ఆరోపణల్లో నిజం లేదని, ఆటోడ్రైవర్ కు ముందు కిరణ్ రాయల్ అనుచరుడిగా ఘనీ ఉన్నట్లు ఆమె తెలిపారు. కిరణ్ రాయల్ ఏమి చెప్పినా చెల్లిపోతుందని అనుకుంటున్నాడని, ఇక్కడ ఎవరూ అంత అమాయకులు లేరన్నారు.తనతో కిరణ్ రాయల్ సన్నిహి తంగా ఉన్న సమయంలో చాలా విషయాలు వెల్లడించినట్లు లక్ష్మీ అన్నారు. పవన్ కళ్యాణ్, నాదెండ్ల మనోహర్ తన వెంట ఉన్నార ని ఎప్పుడూ చెప్పేవాడన్నారు. తన వద్ద పవన్ రహస్య జీవితానికి సంబంధించిన పెన్ డ్రైవ్ ఉందని, తనను పవన్ ఏమి చేయలేడని చాలా సార్లు చెప్పినట్లు ఆమె ఆరోపించారు. మాజీ మంత్రి రోజా దగ్గరి బంధువును కూడా కిరణ్ రాయల్ ట్రాప్ చేశారని, అవసరా నికి వాడుకొని అవసరం తీరాక, ఆమెపై దాడి చేసిన చరిత్ర కిరణ్ రాయల్ కే దక్కుతుందని సంచలన కామెంట్స్ చేశారు.ఆ కారణం వల్లే వైసీపీ ప్రభుత్వ హయాంలో కిరణ్ రాయల్ ను పోలీసులు అరెస్ట్ చేశారన్నారు. పోలీసులు అరెస్ట్ చేసిన కారణం వేరైతే, పార్టీ కోసం అంటూ కిరణ్ బిల్డప్ ఇచ్చారన్నారు. తనకు టైమ్ వస్తే పవన్ నే బెదిరిస్తానని, నువ్వెంత అంటూ కిరణ్ రాయల్ చాలా సార్లు బె దిరించినట్లు లక్ష్మీ చేసిన కామెంట్స్ ఇప్పుడు వైరల్ గా మారాయి. జైపూర్ నుండి వచ్చిన లక్ష్మీ.. మీడియా సమావేశం ఏర్పాటు చేసిన కామెంట్స్ ఇప్పుడు ఏపీలో హాట్ టాపిక్ గా మారాయి. ఇంతకు లక్ష్మీ చేసిన ఆరోపణలు నిజమేనా? కిరణ్ రాయల్ వద్ద పెన్ డ్రైవ్ ఉన్న మాట వాస్తవమేనా? ఆ పెన్ డ్రైవ్ లో ఏముందన్నది ఇప్పుడు చర్చ సాగుతోంది. ఈ అనుమానాలకు తెర పడాలంటే లక్ష్మీ చేసిన ఆరోపణలకు కిరణ్ రాయల్ స్పందించాల్సి ఉంది.



# బంజారాల స్వచ్ఛమైన జీవితానికి మార్గదర్శి

- శ్రీ సంత్ సేవాలాల్ జీవితం మహోన్నతం
- జాతి ఉన్నతికి కృషి చేసిన ఆయన వారి ఆరాధ్య దైవం
- గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 15 :**



శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జీవితం ఆద ర్శనీయమని, మహోన్నతమైనదని గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్ పేర్కొన్నారు. శనివారం ఆర్ అండ్ ఆర్ కాలనీ ఏటిగడ్డ కిష్టాపూర్ లో బంజారాలు నిర్వ హించిన సేవాలాల్ జయంతి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శ్రీ సంత్ సేవాలాల్ జయంతి కార్యక్రమం లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తుండగా, బంజారాల పాలిట దైవంగా నిలుస్తూ గొప్ప సంఘ సంస్కర్తగా పేరు తెచ్చుకున్నట్లు స్పష్టం చేశారు. జాతి ఉన్నతికి ఎనలేని కృషి చేసిన శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ మూఢనమ్మకాలు, హింస, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని బంజారాలను చైతన్యం చేసినట్లు గుర్తు చేశారు. స్వచ్ఛమైన జీవితం గడిపి ఆదర్శంగా నిలవాల ని బంజారాలకు బోధించిన ఆయన స్ఫూర్తితో నేటి తరం యువత అదే బాటలో నడుస్తున్నట్లు చెప్పారు. అయితే బంజారాల సంస్కృతికి ఆధ్యాత్మికతను జోడిస్తూ దేశవ్యాప్త పర్యటన చేపట్టి వారి పాలిట దేవుడు, ఆరాధ్య దైవంగా నిలిచిన మహోన్నతుడు శ్రీ సంత్ సేవాలాల్ అని కొనియాడారు. కొండ ప్రాంతాలు, గ్రామా లకు దూరంగా, అడవుల్లో సమైక్య జీవనం గడిపే బంజారాల ప్రేమ, అనురాగం వారి సొంతమని వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు నర్సింహ రెడ్డి, నేతలు జంగం రమేష్ గౌడ్, చెప్యాల రాజ శేఖర్ రెడ్డి, అజ్గర్, ప్రమోద్, అంజి , డప్పు గణేష్, లష్కర్ సత్తయ్య, మహేందర్, తిరుపతి, మోతిలాల్, మహేందర్, వసంతరావు, జయేందర్, జయరాం, శత్రు, రాజు, నరేందర్, రమేష్, కత్తర్ సింగ్, శ్రీను, కూరాకుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 'అందమైన చేతి రాత' పై విద్యార్థులకు టిసాట్ ప్రత్యేక పాఠాలు


**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 15:**

T-SAT

అందమైన చేతిరాత కళను విద్యార్థులందరికీ పంచేందుకు టిసాట్ నెట్వర్క్ ప్రత్యేక పాఠ్యాం శాలను ప్రసారం చేయనుంది. ఫిబ్రవరి 16వ తేది ఆదివారం మధ్యాహ్నం 12 నుండి ఒంటి గంట వరకు కాలిగ్రఫీ 'అందమైన చేతి రాత' పై ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమాన్ని ప్రసారం చేస్తున్నట్లు టిసాట్ సీఈవో బోదనపల్లి వేణు గోపాల్ రెడ్డి శనివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో లక్షలాది మంది విద్యార్థులు చేతి రాత సరిగా లేక అనేక ఇబ్బందులు పడటమే కాకుండ, పరీక్షల్లో మార్కులు కోల్పోతున్నార న్నారు. విద్యార్థుల భవిష్యత్ కోసం అనుభవం కలిగిన హ్యాండ్ రైటింగ్ నిపుణుల చే ప్రత్యేక అవగాహన కార్యక్రమం ప్రసారం చేయనున్న ట్లు సీఈవో వేణుగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. జర్మనీ లో విద్యనభ్యసించే ఇంజనీరింగ్ వి ద్యార్థులనుద్దేశించి ఇప్పటికే జర్మన్ లాంగ్వేజ్ పై ప్రత్యేక కార్యక్రమాన్ని టిసాట్ ప్రసారం చేసిందని గుర్తు చేశారు. కాలిగ్రఫి పై సం దేహాలకు 04023540326/726 టోల్ ఫ్రీ నంబర్ 1800 425. 4039 లకు కాల్ చేయాలని సూచించారు.

# శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ బంజారాల ఆరాధ్య దైవం

- హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహనుభావుడు శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్
- శ్రీ సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి వారు చేసిన సేవలను గుర్తు చేసుకొని లంబాడీ, గిరిజన బిడ్డలకు సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు
- బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు



**జయభేరి, దేవరకొండ :**

శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ బంజారాల ఆరాధ్య దైవం అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు అన్నారు.శనివారం దేవరకొండ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ అద్వర్యం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి వారు చేసిన సేవలను గుర్తు చేసుకొని లంబాడీ, గిరిజన బిడ్డలకు సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ......హిందూధర్మం గొప్పతనం బంజారాలకు తెలియజేయడానికి జన్మించిన మహనుభావుడు శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ అని ఆయన అన్నారు. ఈ సమస్త జీవకోటికి మాతృరూపం (తల్లిగా) వెలిసిన అమ్మభవాని గురించి అమ్మను పూజించాలని, కాని ఫలితం ఆశించవద్దని బంజారా లకు బోధించారు. సంత్ సేవాలాల్ మహరాజ్‌గారు, హింస పాపమని, మత్తు, ధూమ పానం శాపం అని హితవు పలికి బంజారా జాతికే కాదు యావత్తు ఇతర కులాలకు ఆదర్శపురుసుడయ్యారు. సేవాలాల్ మహరాజ్ ఆనాడు బంజారా జాతి పరువు ప్రతిష్టల గురించి ముందుగానే ఊహించి అహింస సిద్ధాంతానికి పునాది వేసి ఆచరించి చూపారు. ఆ తరుణంలో బంజారాలు ఆనాడు రాజుల కాలం నుంచి బ్రిటిష్ కాలం వరకు ఆయా రాజ్యాలకు అవసరమైన యుద్ధ సామాగ్రిని చేరవేస్తూ సంచార జీవనం సాగిస్తూ ఉండేవారు. ఆ క్రమంలో బ్రిటిష్, ముస్లీం పాలకుల మత ప్రచారం ద్వారా బంజారా సమాజం అనేక ఇబ్బందులకు గురి అయ్యింది. ఈ పరిస్థితులలో బంజారా జాతిని సన్మర్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహరాజ్ అవతరించారు. సేవాలాల్ మహరాజ్ బోధనల ద్వారా బంజారా జాతి పురోగమిస్తుంది,ప్రతీ లంబాడీ, గిరిజన బిడ్డ కూడా సేవాలాల్ బోధనలు ఆచరిస్తూ మహోన్నతమైన స్థానాన్ని చేరాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. శ్రీ సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూల మాల వేసి వారు చేసిన సేవలను గుర్తు చేసుకొని లంబాడీ, గిరిజన బిడ్డలకు సేవాలాల్ జయంతి శుభాకాంక్షలు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేముల రాజు, బిఆర్ఎస్ నాయకులు రమావత్ రమేష్, నీల రవికుమార్, బోడ్డుపల్లి కృష్ణ,రమావత్ తులిసిరామ్, పొట్ట మధు, మకాం చంద్రమౌళి, పాత్లవత్ లక్ష్మణ్, బాబా, ఆఫ్రోజ్, జమీర్ బాబా, గందురి లక్ష్మణ్, వాడిత్య గణేష్, సంతోష్, నాగేంద్ర, శివ, తదితరులు పాల్గొన్నారు.



# వల్లభనేని వంశీ స్థానంలో సుంకర పద్మశ్రీ

**జయభేరి, విజయవాడ, ఫిబ్రవరి 15:**

గన్నవరం నియోజకవర్గం విషయంలో జగన్మోహన్ రెడ్డి మాస్టర్ ప్లాన్ తో ఉన్నారు. ఈ ఎన్నికల ఫలితాలు వచ్చిన నాటి నుంచి వల్లభనేని వంశీ మోహన్ గన్నవరం నియోజకవర్గానికి దూరంగా ఉన్నారు. ఆయన విదేశాలకు వెళ్లిపోతారని కూడా ప్రచారం నడిచింది. అయితే తాజాగా ఆయన అరెస్ట్ అయ్యారు. ఆయనపై కేసుల మీద కేసులు నమోదు అవుతూనే ఉన్నాయి. ఈ తరుణంలో ఆయన జైలు నుంచి ఎప్పుడు బయటకు వస్తారో తెలియని పరిస్థితి. అందుకే గన్నవరం నియోజకవర్గ బాధ్యతలను వేరే నేతకు అప్పగించాలని జగన్మోహన్ రెడ్డి డిసైడ్ అయినట్లు సమాచారం. అయితే ఆ నియోజకవర్గంలో కమ్మ సామాజిక వర్గం అధికం. అందుకే అక్కడ కమ్మ నేత కోసం జగన్ అన్వేషిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తరుణంలో ఓ మహిళ నేతపై ఆయన ఫోకస్ పెట్టారు. ఆమెను తెచ్చి నియోజకవర్గ బాధ్యతలు అప్పగించనున్నట్లు సమాచారం.2009 ఎన్నికల్లో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు వల్లభనేని వంశీ మోహన్. జూనియర్ ఎన్టీఆర్ తో పాటు నందమూరి హరికృష్ణ ప్రోత్సాహంతో తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ ఎన్నికల్లో విజయవాడ పార్లమెంట్ స్థానం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేశారు. కానీ ఓటమి పలకరించింది. అటు తరువాత గన్నవరం నియోజకవర్గంపై ఫుల్ ఫోకస్ పెట్టారు. 2014 ఎన్నికల్లో గన్నవరం నుంచి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. 2019లో మరోసారి గెలిచారు. కానీ కొద్ది రోజులకే వైసీపీలోకి ఫిరాయించారు. అయితే ఈ ఎన్నికల్లో పోటీ చేసి దారుణంగా ఓడిపోయారు. ప్రస్తుతం వైసీపీకి అక్కడ బాధ్యుడు లేకపోవడం లోటు.గన్నవరం.. కమ్మ సామాజిక వర్గం ప్రాబల్యం ఉన్న నియోజకవర్గం. అందుకే అక్కడ బలమైన నేతను బరిలో దించాలని జగన్ భావిస్తున్నారు. వాస్తవానికి ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీకి అక్కడ అభ్యర్థి అవసరం అయ్యారు. రకరకాల పేర్లు తెరపైకి వచ్చాయి. అయితే వల్లభనేని వంశీ టిడిపి నుంచి వైసీపీలోకి ఫిరాయించడంతో.. అప్పటివరకు అక్కడ వైసిపి బాధ్యతలు చూసిన యార్లగడ్డ వెంకట్రావు టిడిపిలోకి వచ్చారు. టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇప్పుడు వంశీ సైతం పెద్దగా పట్టించుకోకపోవడంతో వైసీపీకి ఇన్చార్జ్ అవసరం అయ్యారు.ప్రస్తుతం వైసీపీలోసీనియర్ నేతలు ఎవరూ లేరు. యార్లగడ్డ వెంకట్రావు టిడిపిలో చేరి ఎమ్మెల్యే అయ్యారు. అయితే ఇప్పుడు వల్లభనేని వంశి స్థానంలో కమ్మ సామాజిక వర్గానికి చెందిన నేత అవసరం. ఇటువంటి తరుణంలో కాంగ్రెస్ పార్టీ మహిళా నేత సుంకర పద్మశ్రీ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. ఆమె సుదీర్ఘకాలం కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ వచ్చారు. పీసీసీ పీఠం ఆశించారు. కానీ షర్మిల దక్కించుకోవడంతో ఆమెకు నిరాశ ఎదురయింది. ప్రస్తుతం పీసీసీ ఉపాధ్యక్షురాలు గా ఉన్నారు. కానీ షర్మిల తో విభేదించి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నారు. త్వరలో ఆమె వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరడం ఖాయమని ప్రచారం నడుస్తోంది. గన్నవరం ఇంచార్జ్ బాధ్యతలను అప్పగిస్తానని జగన్ ఆమెకు హామీ ఇచ్చినట్లు సమాచారం. ఆమె వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిక లాంఛనమేనని తెలుస్తోంది.

# సేవాలాల్ మహారాజ్ 286 జయంతి

**జయభేరి, దేవరకొండ :**



దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవాలాల్ మహారాజ్ 286 జయంతి సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ భవనమునందు అధ్యక్షుడు NVT ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీధర్ గౌడ్, సభ్యులతో కలిసి సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం సభ్యులతో కలిసి మొక్కలు నాటినారు. అధ్యక్షుడు NVT మాట్లాడుతూ. గిరిజన బంజారాలకు పురాతన సంస్కృతిని పరిచయం చేస్తూ, జీవహింస మాంసం తినటం వంటి పనులకు దూరంగా ఉండాలని సూచించారు.బంజారాలకు ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ అని కొనియాడారు. మొక్కల గురించి వివరిస్తూ ప్రతి ఒక్కరూ వారి ఇంటి ముందల షాపుల ముందల రోడ్డు ఇరువైపులా మొక్కలు నాటాలని, తమ వంతు బాధ్యతగా నీరు పోసి కాపాడుకోవాలని అన్నారు. మొక్కలు గాలిలోని కార్బన్ డయాక్సైడ్‌ను తొలగిస్తాయి, ఓజోన్, రేణువుల వంటి వాయు కాలుష్యాలను తగ్గిస్తాయి, అడవులు సహజ ఫిల్టర్‌లుగా పనిచేస్తాయి. నేల ఆరోగ్యం మొక్కలు ఆకులు, సేంద్రియ పదార్థాలను చిందించడం వల్ల నేలను సుసంపన్నం చేస్తాయి. జీవవైవిధ్యం మొక్కలు అనేక జంతువులకు ఆశ్రయం కల్పిస్తాయి. మొక్కలు తినడానికి ఆహారాన్ని అందిస్తాయి. మొక్కల నుండి ఔషధాలు తయారు చేస్తారు. మొక్కల నుండి కలపను పొందుతారు, దీనిని శక్తి యొక్క ప్రత్యామ్నాయ వనరుగా ఉపయోగిస్తారు. ఇంట్లో మొక్కలు పెంచడం వల్ల ఆక్సిజన్ విడుదల అవుతుంది, ఇది ఆరోగ్యానికి మంచిది. మొక్కలు చూడటం, వాటిని పెంచడం వల్ల ఒత్తిడి, ఆందోళన నుంచి ఉపశమనం లభిస్తుంది. మొక్కలు పర్యావరణాన్ని సంరక్షిస్తాయి అని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కృష్ణ కిషోర్, లీగల్ అడ్వైజర్ ఉమా మహేష్, వేముల రాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ తాళ్ల సురేష్, బొడ్డుపల్లి కృష్ణ, కరాటే మాస్టర్ శ్రీను, పగిడిమర్రి శ్రీనయ్య, చంద్రశేఖర్, డాన్స్ మాస్టర్ జగన్, సన్నీ కరెంట్ ఆఫీస్, నాగరాజు, నరేష్, హరికృష్ణ, రమేష్, కృష్ణ, క్రీడాకారులు కళాకారులు తదితరులు పాల్గొన్నారు.

# 42 లక్షల మంది విద్యార్థులకు బోర్డు పరీక్షలు షురూ..



**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 15:**

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ దేశ వ్యాప్తంగా 2024 25 విద్యా సంవత్సరానికి సంబంధించి పదో తరగతి, 12వ తరగతి పరీక్షలు ఫిబ్రవరి 15న నుంచి ప్రారంభమయ్యాయి. మొత్తం 42 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాస్తున్నారు. భారత్ సహా 27 దేశాల్లో ఈ పరీక్షలు జరుగుతున్నాయి. పదో తరగతి పరీక్షలు మార్చి 18వ తేదీ వరకు, 12వ తరగతి పరీక్షలు ఏప్రిల్ 4 వరకు జరగనున్నాయి. తొలిరోజు పదో తరగతి ఇంగ్లిష్ సబ్జెక్టు, 12వ తరగతికి ఆంత్రప్రెన్యూర్‌షిప్ సబ్జెక్టుల పరీక్షలు జరిగాయి. నేటి నుంచి ఆయా తేదీల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. ఇక తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతున్నారు. తెలంగాణ నుంచి పదో తరగతి విద్యార్థులు సుమారు 50 వేల మంది, 12వ తరగతి విద్యార్థులు దాదాపు 10 వేల మంది పరీక్షలకుపైగా విద్యార్థులు హాజరుకానున్నారు. వీరిలో 80 శాతం మంది విద్యార్థులు గ్రేటర్ హైదరాబాద్‌లోనే ఉన్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి పదో తరగతి విద్యార్థులు దాదాపు 40 వేలు, 12వ తరగతి విద్యార్థులు 12 వేల మంది వరకు ఉన్నారు.కాగా ఇప్పటికే సీబీఎస్ఈ ప్రాక్టికల్ పరీక్షలు జనవరిలో ముగియగా.. 10వ తరగతి, 12వ తరగతికి సంబంధించిన థియరీ పరీక్షలు ఫిబ్రవరి 15 నుంచి ప్రారంభమయ్యాయి. ప్రాక్టికల్/ప్రాజెక్ట్/ఇంటర్నల్ అసెస్‌మెంట్‌కు సంబంధించి మార్కులను అప్‌లోడ్ చేసేటప్పుడు పాఠశాలలు కొన్నిసార్లు తప్పులు చేస్తున్నాయని, ఈ సారి ఈ విధమైన తప్పులు చోటు చేసుకోకుండా.. ఆయా పాఠశాలలకు ప్రాక్టికల్, ప్రాజెక్ట్, అంతర్గత మూల్యాంకనం, థియరీ పరీక్షలను సజావుగా నిర్వహించడంలో సహాయపడటానికి సబ్జెక్టుల జాబితా సమాచారం వివరాలను కూడా బోర్డు ఇప్పటికే వెల్లడించిన సంగతి తెలిసిందే.

సీమ్యాట్ 2025 తుది ఫలితాలు విడుదల.. స్కోర్ కార్డ్ డౌన్‌లోడ్ కోసం ఇక్కడ క్లిక్ చేయండి

కామన్ మేనేజ్‌మెంట్ అడ్మిషన్ టెస్టు (సీమ్యాట్) 2025 తుది ఫలితాలను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీయే) విడుదల చేసింది. మొత్తం 74,012 అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా 63,145 అంటే 85.32 శాతం మంది పరీక్షకు హాజరయ్యారు. జనవరి 31వ తేదీన ప్రాథమిక కీ విడుదలైంది. జనవరి 2 వరకు అభ్యంతరాలు స్వీకరించింది. పరీక్ష రాసిన అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో అప్లికేషన్ నెంబరు, పుట్టిన తేదీ వివరాలు నమోదు చేసి స్కోర్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. దేశవ్యాప్తంగా జనవరి 25న 107 నగరాల్లో రెండు షిఫ్టుల్లో ఆన్‌లైన్ విధానంలో ఈ పరీక్ష జరిగిన సంగతి తెలిసిందే.



## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

- ఆర్థిక సహాయం చేస్తున్న మాజీ ఎంపీపీ పాండు గౌడ్

**జయభేరి, మార్కుక్, ఫిబ్రవరి 15 :**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన పెద్దబోయిని పోచమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది విషయం తెలుసుకున్న తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్ శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ,ప్రగాఢ సానుభూతి తెలిపి,ఆర్థిక సహాయం అందజేశారు వారితో పాటు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల మహేష్, జుట్టు సుధాకర్, మ్యాకల శ్రీనివాస్, ఆంజనేయులు, బోయిని లక్ష్మణ్,బాలస్వామి, స్వామి, నీల పోచయ్య, రాజు తదితరులు ఉన్నారు.

## మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం

**జయభేరి, గజ్వేల్, ఫిబ్రవరి 15 :**

గజ్వేల్, దుబ్బాక నియోజికవర్గము లోని ప్రజలకు, ప్రజా ప్రతినిధులకి, పత్రికా విలేకరులకు తెలియచేయునది. కొండపాక పంపింగ్ స్టేషన్ వద్ద ఉన్న హెచ్ఎం డబ్ల్యూఎస్ఎస్ మూడు మీటర్ వ్యాసం గల ప్రధాన పైపులైనుకి మరమ్మత్తుల లో భాగంగా 900 ఎంఎం వ్యాసర్థం కల వాల్వ్ అమర్చుచున్నారు. ఇట్టి మరమ్మతులలో భాగంగా హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ వారు ఈనెల 17 తేదీ ఉదయం ఆరు గంటలకు వర్క్ మొదలు పెట్టి 18 తేదీ ఉదయం ఆరు గంటల వరకు మరమత్తు ప్రక్రియ ఉంటుంది అని హెచ్ఎండబ్ల్యుఎస్ఎస్ బోర్డు వారు ఒక ప్రకటన లో తెలిపారు. అందువలన మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం కలుగుచున్నది. కావున ప్రజలందరికి తెలియచేయునది ఏమనగా 17 వ తేదీన ఉదయం సరఫరా చేసిన నీటిని పొదుపుగా వాడుకోవాల్సిందిగా కోరుచున్నాము. తిరిగి 18 వ తేదీన సాయంత్రం నుండి నీటి సరఫరా చేయబడును. ప్రజలు ఈవిషయాన్ని గమనించి సహకరించగలరని కోరుతున్నామని వి. శ్రీనివాసు, కార్య నిర్వాహక ఇంజనీరు, మిషన్ భగీరథ, గజ్వేల్ డివిజన్ వారు తెలిపారు.

## అడిషనల్ ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన మున్సిపల్ అధ్యక్షుడు బిజెపి వస్కుల సుధాకర్




**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ అడిషనల్ ఎస్పీని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది కలిసిన వారిలో మున్సిపల్ అధ్యక్షుడు బిజెపి వస్కుల సుధాకర్ బిజెపి సీనియర్ నాయకులు బెజవాడ శేఖర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు వాన నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి కలెక్టర్ ఆకస్మిక తనికి



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ఓపి, ఇన్ పేషెంట్లు, వివిధ వార్డులను ఆమె తిరిగి పరిశీలించారు. ఆస్పత్రి వైద్యాధికారి రవి ప్రకాష్ ఆస్పత్రి ద్వారా అందిస్తున్న సేవలు,గురువారం నాటి పేషెంట్లు వివరాలు, ఇతర అంశాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద వైద్యులకు సరైన వైద్యం అందించాలని, ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాలని ఈ సందర్భంగా ఆమె సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, తదితరులు ఉన్నారు.

## పెద్దపల్లి ఆర్టీవో కార్యాలయం వద్ద లారీ ఓనర్ హంగామా...

- ఆర్టీవో అధికారులకు లంచం డబ్బులు ఇవ్వకుంటే కేసులు పెట్టి వేధిస్తున్నారని ఆందోళన

**జయభేరి, పెద్దపల్లి:**

పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఆర్టిఏ కార్యాలయం వద్ద బసంత్ నగర్ కు చెందిన లారీ ఓనర్ అనిల్ గౌడ్ హంగామా చేశారు. ఆర్టీవో అధికారులకు డబ్బులు ఇవ్వకుంటే తన వాహనాలపై కేసులు పెట్టారని లారీ ఎక్కి విద్యుత్ తీగలు పట్టుకుంటానని బెదిరిస్తూ ఆందోళనకు దిగాడు. అధికారులకు మామూళ్ళు ఇవ్వనందుకే లారీపై కేసు నమోదు చేసినట్లు ఆరోపించాడు. ఒక్కో లారీకి నెలకు 8000 రూపాయలు లారీ ఓనర్ల వద్ద లంచం వసూలు చేస్తున్నట్టు అనిల్ గౌడ్ తెలిపారు. లారీ ఓనర్ ఆందోళనతో ఆర్టీఏ అధికారులు అతని సముదాయించి కిందికి దింపారు. ఓవర్ లోడ్ తోపాటు సకాలంలో టాక్సీలు చెల్లించకపోవడంతోనే కేసు నమోదు చేసినట్లు ఆర్టీఏ అధికారులు తెలిపారు. ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయవచ్చని ప్రకటించారు.

# హీరోయినే అవలేదు.. అప్పుడే రూ.కోట్లకు కోట్లు, మాల్ ఓపెనింగ్‌లు..



ఆమె ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో షేర్ చేయగా ఓ రేంజ్‌లో వైరలయ్యాయి. ఇప్పుడు అదే క్రేజ్ తో ఒక బాలీవుడ్ సినిమాలోనూ అవకాశం సంపాదించుకుంది. బాలీవుడ్ డైరెక్టర్ సనోజ్ మిశ్రా తెరకెక్కిస్తోన్న 'ది డైరీస్ ఆఫ్ మణిపూర్' లో మోనాలిసా ప్రధాన పాత్రలో నటిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా ఆమె ఓ బ్రాండ్ ఈవెంట్ కోసం స్పెషల్ ఫ్లైట్‌లో కేరళ వెళ్లింది. ఆ వీడియోలతో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది ఈమె. ఇటీవల నటి హనీరోజ్ ను వేధించిన కేసులో ప్రముఖ వ్యాపారవేత్త బాబీ చెమ్మనూరు అరెస్టై బెయిల్ పై రిలీజ్ అయ్యాడు. ఇప్పుడు అతను కేరళలో మరో బంగారు ఆభరణాల దుకాణాన్ని ప్రారంభించాడు. ఇప్పుడిదే ఈవెంట్ కు స్పెషల్ గెస్ట్ గా కోట్ల రూపాయిలు ఆఫర్ చేసి మరీ మోనాలిసాను పిలిచాడు బాబీ. ఈ సందర్భంగా ఆమెను చూసేందుకు స్థానికులు భారీగా తరలివచ్చారు. ఇదే ఇవెంట్ లో రెడ్ కలర్ డ్రెస్, ఒంటినిండా ఆభరణాలతో ఎంతో అందంగా కనిపించింది మోనాలిసా. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో బాగా వైరలవుతున్నాయి. వీటిని చూసిన నెటిజన్లు మోనాలిసా రేంజ్ మారిపోయిందంటూ క్రేజీ కామెంట్స్ చేస్తున్నారు.



## 6 కోట్లతో తీస్తే 55 కోట్లు..

మంజుమ్మెల్ బాయ్స్, ప్రేమలు, కిష్కింద కాండం, రైఫిల్ క్లబ్.. లేటెస్ట్ గా మార్కో.. ఇలా మలయాళ సినిమాలు ఓటీటీలో దుమ్ము రేపుతున్నాయి. సహజత్వానికి దగ్గరగా ఉండడం, థ్రిల్లింగ్ అంశాలు పుష్కలంగా ఉండడంతో మాలీవుడ్ సినిమాలకు డిజిటల్ స్ట్రీమింగ్ లో మంచి ఆదరణ దక్కుతోంది. ఈ నేపథ్యంలో ఓటీటీ ఆడియెన్స్ ను అలరించేందుకు మరో మలయాళ బ్లాక్ బస్టర్ మూవీ స్ట్రీమింగ్ కు వస్తోంది. అదే ప్రముఖ నటుడు అసిఫ్ అలీ నటించిన రేఖా చిత్రం. ఈ ఏడాది జనవరి 09న థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం మలయాళ ఆడియెన్స్ ను విపరీతంగా ఆకట్టుకుంది. మర్డర్ మిస్టరీ క్రైమ్ థ్రిల్లర్ గా రూపొందిన ఈ సినిమా 2025 లో అత్యధిక కలెక్షన్లు రాబట్టిన మలయాళ సినిమాల్లో ఒకటిగా రికార్డును క్రియేట్ చేసింది. కేవలం 6 కోట్ల బడ్జెట్ తోనే తెరకెక్కిన రేఖా చిత్రం సినిమా రూ.55 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. థియేటర్లలో ప్రేక్షకులను విశేషంగా మెప్పించిన ఈ బ్లాక్ బస్టర్ మూవీ ఇప్పుడు డిజిటల్ స్ట్రీమింగ్ కు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్ సోనీ లివ్ రేఖా చిత్రం డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను సొంతం చేసుకుంది. తాజాగా ఈ సినిమా స్ట్రీమింగ్ కు సంబంధించి అధికారిక ప్రకటన వెలువడింది. మార్చి 7 నుంచి రేఖా చిత్రం ఓటీటీలోకి అందుబాటులోకి రానున్నట్లు సోషల్ మీడియా ద్వారా ప్రకటించింది సోనీ లివ్.

'అందరూ మర్చిపోయిన నేరం.. పాతిపెట్టిన నిజాన్ని వెలికితీసే సమయం ఆసన్నమైంది. మార్చి 7న రేఖాచిత్రం సోనీలివ్‌లో చూసేయండి' అంటూ రేఖా చిత్రం ఓటీటీ స్ట్రీమింగ్ పై అప్ డేట్ ఇచ్చింది సోనీ లివ్. మలయాళంతో పాటు తెలుగు, తమిళ, కన్నడ, హిందీ భాషల్లోనూ రేఖా చిత్రం స్ట్రీమింగ్ కు రానుంది.



## సంతూర్ మమ్మీ గుర్తుందా..?

టాలీవుడ్ టైర్2 హీరోల్లో విశ్వక్ సేన్ ఒకడు. 'ఈ నగరానికి ఏమైంది', 'ఫలక్‌నుమా దాస్', 'HIT: ది ఫస్ట్ కేస్', 'పాగల్', 'అశోక వనంలో అర్జున కళ్యాణం', 'ఓరి దేవుడా', 'దాస్ కా దమ్కీ', 'గామి', 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' లాంటి హిట్ చిత్రాలను తన ఖాతాలో వేసుకున్నాడు విశ్వక్ సేన్. ఇక గత ఏడాది నవంబర్‌లో రిలీజ్ అయిన 'మెకానిక్ రాకీ' మూవీ విశ్వక్ సేన్ కెరీర్‌లో ఫస్ట్ ఫ్లాప్ మూవీగా నిలిచింది. ఆ తర్వాత మూడు నెలల్లోనే 'లైలా' మూవీని థియేటర్లలోకి తెచ్చాడు విశ్వక్ సేన్. ఇందులో ఆకాంక్ష శర్మ హీరోయిన్. మరి ఇంతకీ ఈ ఆకాంక్ష శర్మ ఎవరని అనుకుంటున్నారా.? ఈ అమ్మడు మహేష్ బాబుతో ఓ యాడ్‌లో కూడా నటించింది. 'ఇచ్చుకుందాం బేబీ' అంటూ రిలీజ్ అయిన సాంగ్‌లో టూ పీస్ బికినీలో సెగలు రేపింది హీరోయిన్ ఆకాంక్ష శర్మ. టాలీవుడ్‌లో ఈమె కొత్త అయినప్పటికీ.. బాలీవుడ్‌లో ఈ అమ్మడు మంచి గుర్తింపు తెచ్చుకుంది. సింగర్ బాద్‌షాతో కలిసి పలు ఆల్బమ్స్ చేసిన ఆకాంక్ష.. హీరో టైగర్ ష్రాఫ్‌తో 'డిస్కో డ్యాన్సర్ 2' మూవీలో డ్యాన్స్ చేసింది. అంతేకాదు టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబుతో కలిసి 'సంతూర్' యాడ్‌లో కూడా చేసింది ఈ బ్యూటీ. ఆ యాడ్‌లో కనిపించే 'సంతూర్' మమ్మీ మన ఆకాంక్ష శర్మనే.. ఈ సంతూర్ యాడ్ తర్వాత ఆకాంక్షను ఆఫర్లు వెతుకుంటూ వచ్చాయి. అందులో ఒకటి విశ్వక్ సేన్ 'లైలా' మూవీ.

## భజరంగీ భాయ్ మున్నీ పాప గుర్తుందా..

భజరంగీ భాయిజాన్ మూవీ విషయానికి వస్తే, పాకిస్తానీకి చెందిన ఓ మూగ చెవిటి పాప మున్నీను తన కన్నవారి వద్దకు చేర్చడానికి భారతీయ యువకుడు ఎన్నిసమస్యలు ఫేస్ చేశాడు అనేది ఈ సినిమా కథ. ఇందులో హర్షాలీ మల్హోత్రా మున్నీ ప్రాతలో నటించగా, సల్మాన్ ఖాన్ భారతీయ యువకుడి పాత్రలో నటించారు. భజరంగీ భాయిజాన్ మూవీ విషయానికి వస్తే, పాకిస్తానీకి చెందిన ఓ మూగ చెవిటి పాప మున్నీను తన కన్నవారి వద్దకు చేర్చడానికి భారతీయ యువకుడు ఎన్నిసమస్యలు ఫేస్ చేశాడు అనేది ఈ సినిమా కథ. ఇందులో హర్షాలీ మల్హోత్రా మున్నీ ప్రాతలో నటించగా, సల్మాన్ ఖాన్ భారతీయ యువకుడి పాత్రలో నటించారు. ఈ మూవీలో మున్నీగా హర్షాలి చాలా క్యూట్‌గా కనిపిస్తూ.. మాటలు లేకున్నా, తన హావభావాలతో అందరినీ కట్టిపడేసింది. సినిమాలో ఈ చిన్నారిని చూసి కంట తడి పెట్టనివారు ఉండరు అనడంలో అతిశయోక్తి లేదు. ఎందుకంటే? అంతలా మున్నీ పాత్రలో ఒదిగిపోయింది ఈ క్యూట్ గర్ల్.








## రియల్ లైఫ్ హీరో..

### ఆ లేడీ క్రికెటర్‌కు అండగా శివకార్తికేయన్..

కోలీవుడ్ స్టార్ హీరో శివకార్తికేయన్ గురించి చెప్పక్కర్లేదు. యాంకర్ గా బుల్లితెరపై సినీప్రయాణం స్టార్ట్ చేసి ఇప్పుడు హీరోగా తనకంటూ ఓ ఫాలోయింగ్ క్రియేట్ చేసుకున్నాడు. ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి స్టార్ స్టేటస్ సొంతం చేసుకున్నాడు. గతేడాది అమరన్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. ఆ సినిమా విజయాన్ని సాధించి, అనేక కోట్లు వసూలు చేసి, రికార్డు సృష్టించింది. ఇక ఫిబ్రవరి 14న చెన్నైలో 100వ రోజు విజయోత్సవ వేడుక జరిగింది. ఇందులో సాయి పల్లవి కథానాయికగా నటించగా.. డైరెక్టర్ రాజ్ కుమార్ పెరియస్వామి దర్శకత్వం వహించారు. ఇదిలా ఉంటే.. తాజాగా నటుడు శివకార్తికేయన్ కు సంబంధించిన ఓ క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరలవుతుంది. వెండితెరపై హీరోగానే కాకుండా అతడు రియల్ లైఫ్ లోనూ హీరోగానూ మారాడు.

2018లో కేరళలోని వయనాడ్‌లో భారీ వరదలు సంభవించాయి. ఆ సమయంలో ఎంతో మంది ఆస్తులు, ఇళ్లు, సంబంధాలు కోల్పోయారు. ఆ సమయంలో తనతో పాటు ఆ చిత్రంలో నటించిన క్రికెటర్ సజనా సంజీవన్ కు నటుడు శివకార్తికేయన్ సహాయం చేశాడు. ఈ విషయాన్ని క్రికెటర్, నటి సజనా సంజీవన్ 'కనా' సినిమాలో వెల్లడించారు. సజనా మాట్లాడుతూ... '2018లో వయనాడ్ ప్రాంతం మొత్తం తీవ్రమైన వరదలకు గురైనప్పుడు, నటుడు శివకార్తికేయన్ సర్ నాకు ఫోన్ చేసి ఏదైనా సహాయం కావాలా అని అడిగారు. నా క్రికెట్ సామాగ్రి అంతా పోయిందని చెప్పాను. కానీ నాకు కేవలం స్పైక్స్ షూస్ కావాలని అడిగాను. వారం రోజుల్లోనే షూస్ నాకు పంపించారు ' అంటూ చెప్పుకొచ్చింది సజన.

దీంతో ఇప్పుడు శివకార్తికేయన్ పై ప్రశంసలు కురిపిస్తున్నారు నెటిజన్స్. ఎంత ఉన్నత స్థాయికి వెళ్లినా, నటుడు శివకార్తికేయన్ ఇప్పటికీ సామాన్యుల గురించే ఆలోచిస్తారని కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం శివకార్తికేయన్ పరాశక్తి, SK 23 వంటి చిత్రాల్లో నటిస్తున్నారు. పరాశక్తి సినిమా ఆగస్టు లేదా అక్టోబర్ లో విడుదల కానుంది.

Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com